విలేకరులు కావలెను

చట్టం మీ చుట్టం
జాతీయ తెలుగు దిన పత్రిక

ప్రతి క్షణం ప్రజల పక్షం నిలబడే
చట్టం మీ చుట్టం దినపత్రికకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని జిల్లాల
వ్యాప్తంగా విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
9581419999



# చట్టం మీ చుట్టం

జాతీయ తెలుగు దిన పత్రిక


## జూన్ 4న కేరళలోకి నైరుతి రుతుపవనాలు

- దేశవ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే ఛాన్స్
- దక్షిణాది రాష్ట్రాల్లో విస్తృతంగా వర్షాలు



**న్యూఢిల్లీ,జూన్2 (చట్టం న్యూస్):** దేశవ్యాప్తంగా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న నైరుతి రుతుపవనాలు స్వల్ప ఆలస్యంతో కేరళలోకి

మిగతా 2వ పేజీలో..

సంపుటి : 14 • సంచిక : 139 Simultaneously Published from Kurnool AP &TS, Bengaluru, Mumbai, Chennai, Kerala, Patna, Kolkata & Delhi బుధవారం 3 జూన్ 2026 • పేజీలు : 8 • వెల 2/-

# సర్ ప్రక్రియపై అప్రమత్తంగా ఉండాలి

- కూటమి నేతలతో సమన్వయం చేసుకుని సాగాలి
- మన ఓట్లు తీసేందుకు గొడ్డలి పార్టీ కుట్ర చేసే యత్నం
- ప్రతి ఒక్కరూ సైతికిల్ వాడాలి.. నేరుగా ప్రజలను కలవాలి
- పని చేయని వారిని నిర్మొహమాటంగా పక్కన పెట్టేస్తా
- ఎస్ఐఆర్‌పై వర్క్ షాప్‌లో చంద్రబాబు కీలక వ్యాఖ్యలు





**అమరావతి,జూన్2 (చట్టం న్యూస్):** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) సమయంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని తెదేపా ఎమ్మెల్యేలకు ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు, సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. జనసేన, భాజపాతో కలిసి సమన్వయం చేసుకొని 'సర్'ని పర్యవేక్షించాలన్నారు. తెదేపా ప్రధాన పార్టీగా ఉన్నందున పూర్తి అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. 'సర్'పై తెదేపా ఎమ్మెల్యేలకు చంద్రబాబు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఎస్ఐఆర్‌పై వర్క్ షాప్‌లో ఏపీ సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. శిక్షణ తరగతులకు హాజరుకాని నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 2002 తర్వాత ఓటర్ల జాబితా సవరణ జరుగుతోంది. మన ఓట్లు తీసేసి.. వాళ్ల ఓట్లు పెట్టేలా కుట్రలకు గొడ్డలి పార్టీ వెనుకాడదు. 'సర్' సమయంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి. మాకేం సంబంధం లేదన్నట్లుగా ఎంపీలు ఉంటే సరికాదు. జులై 14 లోపు ఓట్లు ఉండేలా చూసుకోకపోతే ఇబ్బందులు ఎదురవుతాయి. పార్టీ ఉంటేనే ప్రభుత్వం వస్తుందనే బాధ్యతతో ప్రతి ఒక్కరూ పని చేయాలన్నారు. సైకిల్ పవర్ చూపించేందుకు ప్రతి ఒక్కరూ ఎలక్ట్రిక్ సైకిల్ వాడండి. దీని వల్ల ఖర్చు సున్నా.. ఆరోగ్యానికి ఆరోగ్యం. ఎలక్ట్రిక్ సైకిల్‌పై వీలైనన్ని ఎక్కువ ఇళ్లకు తిరుగుదాం. ఈ నెల 4న ఎన్డీయే సమావేశం తర్వాత భవిష్యత్ కార్యాచరణ చేపడతాం. 2024లో కూటమికి వచ్చిన ఓట్ల కంటే వచ్చే ఎన్నికల్లో పెరగాలి. ప్రతి బుధవారం పార్టీ క్యాలెండర్ తప్పనిసరిగా అమలు కావాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో ఎన్డీఏ సమన్వయ కమిటీల నియామకం జరగనున్నట్లు చంద్రబాబు వెల్లడించారు. క్షేత్రస్థాయిలో మిత్రపక్షాలను కలుపుకువెళ్లాలని.. బలం ఎక్కువా తక్కువా అనేది అనవసరమని, అటువంటి ఆలోచనలు కూడా పెట్టుకోవద్దన్నారు. కార్యకర్తలకు ప్రాధాన్యం ఇవ్వాల్సిందేనని ఎమ్మెల్యేలకు సీఎం స్పష్టం చేశారు. ఈ నెల 4న ఎన్డీఏ నేతల సమావేశం జరగనుందని తెలిపారు. జెండా మోయాలంటే జెండా ద్వారా వచ్చిన అధికారంలో కార్యకర్తలను భాగస్వామ్యులను చేయాల్సిందే అని చెప్పారు. పదవి ఎవరికీ శాశ్వతం కాదని.. పనిచేసినంత కాలం పదవికి ఢోకా ఉండదని సీఎం అన్నారు. పని చేయకపోతే నమస్కారం పెట్టి ఎటువంటి మొహమాటం లేకుండా పక్కనపెట్టేస్తానని తేల్చిచెప్పేశారు. ఎవరూ వన్ టైం ఎమ్మెల్యేగా మిగిలిపోవద్దన్నారు. అమెరికన్ డెమోక్రసీలో రెండు సార్లు మాత్రమే ఎన్నికయ్యేందుకు అవకాశం ఉంటుందని సీఎం తెలిపారు. 'మన దగ్గర ప్రజలు మెచ్చినంత కాలం మనం ఎమ్మెల్యేగా ఉండవచ్చు. ఎమ్మెల్యేల ప్రవర్తన బాగుంటే.. ఓట్లు పడతాయి.. ప్రజలు ఆదరిస్తారు. ఎమ్మెల్యేల ప్రవర్తన బాగోలేకపోతే ఓట్లు పోతాయి.. ఆ విషయం అందరూ గుర్తుపెట్టుకోవాలి. పనిచేయకపోయినా పర్వాలేదు.. నోరు మాత్రం పారేసుకోవద్దు. తస్మాత్... జాగ్రత్తగా ఉండాలని ఎమ్మెల్యేలను చంద్రబాబు హెచ్చరించారు.

## సీబీఎస్ఈ అన్ స్క్రీన్ మార్కింగ్ వివాదం

### నివేదిక కోరిన కేంద్ర ప్రభుత్వం



**న్యూఢిల్లీ,జూన్2(చట్టం న్యూస్) :** సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ఆన్-స్క్రీన్ మార్కింగ్ కు సంబంధించిన వివాదం మరింత ముదురుతోంది. కోఎంప్ట్ ఎడ్యుటెక్ సంస్థకు కాంట్రాక్ట్ కేటాయించిన విధానంపై సీబీఎస్ఈ నుంచి కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ పూర్తి నివేదిక కోరింది. ఈ వ్యవహారంలో అవకతవకలు జరిగాయని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని కేంద్రం హెచ్చరించింది. కోఎంప్ట్ కు కాంట్రాక్టును కేటాయించేటప్పుడు అనుసరించిన విధానాలు, నిర్ణయం తీసుకునే ప్రక్రియలో పాల్గొన్న అధికారులతో సహా, టెండర్

మిగతా 2వ పేజీలో..

## మరోసారి తీవ్రస్థాయికి ఉద్రిక్తతలు

- పశ్చిమ ఆసియాలో మళ్లీ యుద్ధ మేఘాలు
- కొలిక్కిరాని దౌత్యపరమైన ప్రయత్నాలు
- చర్చలు నిలిపేస్తున్నామని ఇరాన్ ప్రకటన
- 'హార్ముజ్' జలసంధిని పూర్తిగా మూసివేత!!



**న్యూఢిల్లీ,జూన్2(చట్టం న్యూస్):** పశ్చిమ ఆసియా (మిడిల్ ఈస్ట్)లో ఉద్రిక్తతలు మరోసారి తీవ్రస్థాయికి

మిగతా 2వ పేజీలో..

## బెంగాల్‌లో ట్రీట్మెంట్ అందడం లేదు

- అభిషేక్ బెనర్జీని హైదరాబాద్‌కు తరలిస్తాం
- మాజీ సీఎం మమతా బెనర్జీ వెల్లడి

**సోనార్‌పూర్, జూన్ 2 (చట్టం న్యూస్):** పశ్చిమ బెంగాల్ రాజకీయాలు మరోసారి వేడెక్కాయి. తృణమూల్ కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ అభిషేక్ బెనర్జీపై దక్షిణ 24 పరగణా జిల్లాలోని సోనార్‌పూర్‌లో శనివారం జరిగిన దాడి రాష్ట్ర వ్యాప్తంగా కలకలం రేపింది. ఈ ఘటన తర్వాత తృణమూల్ కాంగ్రెస్, బీజేపీల మధ్య పరస్పర ఆరోపణలు, ప్రత్యారోపణలు తీవ్ర స్థాయికి చేరుకున్నాయి. పలు ప్రతిపక్ష పార్టీల నేతలు సైతం అభిషేక్ బెనర్జీపై దాడిని తీవ్రంగా ఖండించారు. మమతా బెనర్జీ మేనల్లుడు, ఎంపీ అభిషేక్ బెనర్జీ ఎన్నికల అనంతరం జరిగిన హింసతో ప్రభావితమైన కుటుంబాలను పరామర్శించడానికి సోనార్‌పూర్‌లో వెళ్లారు. ఈ సమయంలో ఆయన కాన్వాయ్‌పై, ఇటుకలు, రాళ్లు, గుడ్లు విసిరారని ఆరోపణలు వచ్చాయి. ఈ దాడిని బీజేపీ కార్యకర్తలు చేశారని తృణమూల్ కాంగ్రెస్ పార్టీ, అభిషేక్ బెనర్జీతో పాటు మాజీ సీఎం మమతా బెనర్జీ ఆరోపించారు. దాడి తర్వాత అభిషేక్ బెనర్జీ మీడియాతో మాట్లాడుతూ తనపై హత్యాయత్నం జరిగిందని చెప్పారు. "వారు నన్ను చంపాలనుకున్నారు. మొత్తం ఘటన కెమెరాలో రికార్డయింది. ఈ విషయాన్ని బెంగాల్ హైకోర్టు, గవర్నర్‌కు తెలియజేస్తాం. కోర్టుకు ఆశ్రయించి న్యాయం కోరతాం. అవసరమైతే సుప్రీంకోర్టులో న్యాయపోరాటం చేస్తాను" అని అన్నారు. ఈ దాడిని బీజేపీ చేయించిందని,

మిగతా 2వ పేజీలో..



## ధైర్యానికి, సంకల్పానికి, పోరాట స్ఫూర్తికి తెలంగాణ ప్రతీక

### రాష్ట్ర ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు



**న్యూఢిల్లీ,జూన్2(చట్టం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు

మిగతా 2వ పేజీలో..

## కారుణ్య నియామకాలకు కుమార్తెలూ అర్హులే

### సంచలన తీర్పు వెలువరించిన సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ,జూన్2(చట్టం న్యూస్) :** కారుణ్య నియామకాలకు వివాహిత కుమార్తెలు కూడా అర్హులేనని సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. వివాహిత కుమార్తెను కుటుంబం నిర్వచనం నుంచి మినహాయించడం రాజ్యాంగ విరుద్ధమని స్పష్టం చేసింది. అలహాబాద్ హైకోర్టు తీర్పును కొట్టివేస్తూ, బాంబే హైకోర్టు తీర్పుతో ఏకీభవించింది. వివాహం కారణంగా అర్హత ఉన్న కూతురికి సామాజిక సంక్షేమ ప్రయోజనాలు లేకుండా చేయడం సరికాదని ధర్మాసనం అభిప్రాయపడింది. యూపీకి చెందిన ఒక వివాహిత మహిళ తన తల్లి మరణం తర్వాత రేషన్ షాప్ లైసెన్స్ కోసం దరఖాస్తు చేయగా, 'వివాహిత కూతురు' అనే కారణంతో నిరాకరించారు. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు యూపీ అధికారులను నాలుగు వారాల్లో లైసెన్స్ ఇవ్వాలని ఆదేశించింది.

## భారత్‌లో ఎబోలా టెన్షన్..

- ఒక కొత్త స్ట్రెయిన్ వేగంగా వ్యాప్తి
- అప్రమత్తమైన భారత ప్రభుత్వం


**న్యూఢిల్లీ,జూన్2 (చట్టం న్యూస్):** కాంగో, ఉగాండా తదితర ఆఫ్రికా దేశాల్లో ఎబోలా వ్యాధి వేగంగా విస్తరిస్తున్న తరుణంలో భారత ప్రభుత్వం అప్రమత్తమైంది. ఎబోలాలోని అత్యంత ప్రమాదకరమైన 'బుండిబుగ్యో' స్ట్రెయిన్ వేగంగా వ్యాపిస్తుండటంతో కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ తాజా గైడ్‌లైన్స్ జారీ చేసింది. ముఖ్యంగా డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, ఉగాండా, దక్షిణ సుడాన్ దేశాలకు అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు పెట్టుకోవద్దని భారతీయులను కోరినట్లు ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో అధికారిక ప్రకటన

మిగతా 2వ పేజీలో..



## రాష్ట్రాలు రెండయినా జాతి ఒక్కటే

### తెలంగాణ ఆవిర్భావ శుభాకాంలు తెలిపిన సిఎం, డిప్యూటి సిఎం



**అమరావతి,జూన్2 (చట్టం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రాంతాలుగా రెండు రాష్ట్రాలు ఏర్పడినా.. తెలుగుజాతి అంతా ఎప్పటికీ ఒక్కటే అని సీఎం అన్నారు. మూడున్నర కోట్ల మంది ప్రజల ఆశలు, ఆకాంక్షలతో యువత బలిదానాలతో సిద్ధించిన రాష్ట్రం తెలంగాణ అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. 'తెలుగు ప్రజలకు రెండు రాష్ట్రాలు ఏర్పడి నేటికి 12 ఏళ్లు. ప్రాంతాలుగా రెండు రాష్ట్రాలు ఏర్పడినా... తెలుగు జాతి అంతా ఎప్పటికీ ఒక్కటే. అటు తెలంగాణ, ఇటు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో పోటీ పడి దూసుకుపోవాలి. ఎంతో చరిత్ర, సాంస్కృతిక నేపథ్యం ఉన్న తెలుగు గడ్డ భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలి. తెలంగాణ రాజధాని హైదరాబాద్, ఏపీ రాజధాని అమరావతి ప్రపంచంలోనే అత్యుత్తమ నగరాలుగా వెలగాలి. ప్రతి తెలుగు కుటుంబానికి అభివృద్ధి ఫలాలు దక్కాలి. అత్యుత్తమ జీవన ప్రమాణాలు పొందాలి. వికసిత్ భారత్ 2047 లక్ష్యంలో మన రెండు రాష్ట్రాలు కలిసి పని చేసి, కీలక భూమి పోషించి తెలుగు వైభవాన్ని, ప్రాభవాన్ని చాటాలి' అంటూ సీఎం చంద్రబాబు పోస్ట్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఏపీ డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. 'మూడున్నర కోట్ల మంది ప్రజల ఆశలు, ఆకాంక్షలతో యువత బలిదానాలతో సిద్ధించిన రాష్ట్రం తెలంగాణ. ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించి

మిగతా 2వ పేజీలో..

## పుష్కరాలకు పకడ్బందీగా ఏర్పాట్లు

- భక్తులకు లోటు రాకుండా చర్యలు చేపట్టాలి
- పుష్కరాల ఏర్పాట్లపై చంద్రబాబు సమీక్ష



**అమరావతి,జూన్2(చట్టం న్యూస్) :** పుష్కరాల్లో భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనపై దృష్టి సారించాలని సిఎం చంద్రబాబు అన్నారు. భద్రత, ట్రాఫిక్, పారిశుద్ధ్యంపై ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. గోదావరి పుష్కరాలు-2027 ఏర్పాట్లపై సీఎం చంద్రబాబు నాయుడు మంగళవారం సమీక్ష నిర్వహించారు. వెలగపూడి సచివాలయంలో మంత్రివర్గ ఉపసంఘంతో కీలక సమావేశం నిర్వహించారు. 2027 జూన్ 26 నుంచి జూలై 7 వరకు గోదావరి పుష్కరాలు జరుగనున్నాయి. పుష్కరాల నిర్వహణ ఏర్పాట్లపై అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. పుష్కరాల కోసం మౌలిక వసతుల అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. నీటి వనరులు, రోడ్లు, ఆరోగ్య శాఖల సమన్వయంపై సమావేశంలో చర్చించారు. పుష్కర ఘాట్ల అభివృద్ధిపై అధికారులతో సీఎం సమీక్ష జరిపారు. పుష్కరాల నిర్వహణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశానికి ఎండోమెంట్స్ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి , నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, హోం మంత్రి వంగలపూడి అనిత, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ హాజరవగా.. పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్, రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వర్చువల్‌గా హాజరయ్యారు. అలాగే సీఎస్ సాయి ప్రసాద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, గోదావరి పుష్కరాల నోడల్ అధికారి వీరపాండియన్ సమీక్షకు హాజరయ్యారు.

## తెలంగాణ ప్రజలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు: వైఎస్ జగన్

అమరావతి, జూన్ 2(**చట్టం న్యూస్**) : ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా తెలంగాణ సోదర సోదరీమణులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు అంటూ ఎక్స్(ట్విట్టర్)లో పోస్ట్ పెట్టారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్న సమయంలో, రాష్ట్రం విడిపోయిన తర్వాత కూడా వైఎస్ జగన్ తెలంగాణ ప్రజలతో, ఇక్కడి ప్రభుత్వాలతో సోదరభావంతోనే వ్యవహరిస్తూ వచ్చారు. ఇప్పుడు కూడా అదే పద్ధతిలో తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు..........



# భారత్‌లో ఎబోలా టెన్షన్..

**మొదటి పేజి తరువాయి..**

ద్వారా చెప్పింది. తాజా పరిస్థితులపై ప్రపంచ ఆరోగ్య సంస్థ తీవ్ర ఆందోళన వ్యక్తంచేసింది. మే 17, 2026న ఈ ఎబోలా వ్యాప్తిని 'పబ్లిక్ హెల్త్ ఎమర్జెన్సీ ఆఫ్ ఇంటర్నేషనల్ కన్సర్న్‌గా ప్రకటించింది. అలాగే ఆఫ్రికా సీడీసీ సైతం దీనిని ఖండాంతర భద్రతా ముప్పుగా పరిగణించిందని 'ద హిందూ' పత్రిక తన నివేదికలో తెలిపింది. ఈ ప్రమాదకర పరిణామాలను దృష్టిలో ఉంచుకుని మే చివరి వారంలో కేంద్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టింది. కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డా ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించి, విమానాశ్రయాల్లో పటిష్టమైన స్క్రీనింగ్, నిఘా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. దేశంలో ఇప్పటివరకు ఎబోలా (బుండిబుగ్యో స్ట్రెయిన్) కేసులు ఏవీ నమోదు కాలేదనీ, ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ముందస్తు జాగ్రత్తగా అన్ని అంతర్జాతీయ విమానాశ్రయాల్లో విదేశాల నుంచి వచ్చే ప్రయాణికులకు థర్మల్ స్క్రీనింగ్ తప్పనిసరి చేశారు.గత 21 రోజుల్లో ఎబోలా ప్రభావిత దేశాల నుంచి నేరుగా వచ్చిన వారు లేదా ఆ దేశాల మీదుగా ప్రయాణించి వచ్చిన వారు కచ్చితంగా స్వీయ నిర్బంధంలో ఉండాలని కేంద్ర ఆరోగ్య శాఖ గట్టిగా సూచించింది. ఒకవేళ ఆ ప్రయాణికులలో అకస్మాత్తుగా జ్వరం, తీవ్రమైన తలనొప్పి, కండరాల నొప్పి, వాంతులు, విరేచనాలు, లేదా శరీరంలో ఎక్కడినుంచైనా అకారణంగా రక్తస్రావం కావడం వంటి లక్షణాలు కనిపిస్తే తక్షణమే స్థానిక ఆరోగ్య అధికారులకు సమాచారం అందించాలి. సాయం కోసం వెంటనే కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ '1075' కు కాల్ చేయాలని విజ్ఞప్తి చేసింది. సకాలంలో వైద్య సహాయం పొందడం ద్వారా బాధితుల ప్రాణాలను కాపాడుకోవడమే కాకుండా, ఇతరులకు వ్యాధి సోకకుండా నిరోధించవచ్చని ది హిందూ రిపోర్ట్ చేసింది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కేంద్రం స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ పంపింది. ఆసుపత్రులలో ప్రత్యేక ఐసోలేషన్ వార్డులు, పరీక్షల కోసం ల్యాబొరేటరీలను ఎప్పుడూ సిద్ధంగా ఉంచాలని.. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ ), నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు అందాయి. విమానాశ్రయంలో ఎవరైనా అనుమానిత రోగులు గుర్తిస్తే వెంటనే వారిని ప్రత్యేక అంబులెన్సుల ద్వారా ఐసోలేషన్ సెంటర్లకు తరలించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు.

# సీబీఎస్ఈ అన్ స్క్రీన్ మార్కింగ్ వివాదం

**మొదటి పేజి తరువాయి..**

పక్రియకు సంబంధించిన పూర్తి వివరాలను అందించాలని సీబీఎస్ఈని మంత్రిత్వ శాఖ కోరింది. తొలిసారిగా అమలు చేసిన ఆన్-స్క్రీన్ మార్కింగ్ విధానంపై విద్యార్థులు, తల్లిదండ్రుల నుంచి వేల ఫిర్యాదులు వచ్చాయి. కొన్ని సమాధాన పత్రాలు సరిగా స్కాన్ కాకపోవడం, పేజీలు కనిపించకపోవడం, మార్కుల లెక్కల్లో పొరపాట్లు చోటుచేసుకున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తాయి. కొన్ని వేల జవాబు పత్రాలను తిరిగి మాన్యువల్‌గా మూల్యాంకనం చేయాల్సి వచ్చింది . వివాదం రాజకీయ రంగు కూడా పులుముకుంది. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు (అ॰÷ాఇ బి।నిట।స ఇ॰నీనిబిసనీల।సబా). ఓఎస్-ఎమ్ టెండర్ పక్రియలో మార్పులు చేసి కోఎంప్ట్‌కు అనుకూలంగా నిబంధనలను సడలించారని ఆరోపించారు. టెండర్ నిబంధనల్లో పలు మార్పులు జరిగాయని, దీంతో సంస్థకు అర్హత లభించిందని ఆయన పేర్కొన్నారు. సీబీఎస్ఈ ఈ ఆరోపణలను ఖండించింది. అన్ని నిబంధనలను అనుసరించే కాంట్రాక్ట్ కేటాయించామని, ఎలాంటి అవకతవకలూ జరగలేదని పేర్కొంది. ఈ మొత్తం వ్యవహారంపై కేంద్ర విద్యాశాఖ అంతర్గత విచారణకు ఆదేశించింది.

# ధైర్యానికి, సంకల్పానికి, పోరాట స్ఫూర్తికి తెలంగాణ ప్రతీక

**మొదటి పేజి తరువాయి..**

తెలియజేశారు. 'వికసిత్ భారత్' సంకల్పాన్ని సాకారం చేయడంలో భాగంగా.. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రస్థానానికి, ప్రగతి పథానికి కేంద్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ పూర్తి మద్దతునిస్తుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. 'ఎక్స్'వేదికగా ప్రధాని మోదీ తెలంగాణ ప్రజలను ఉద్దేశించి ఒక ప్రత్యేక సందేశాన్ని పంచుకున్నారు. 'తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు. తెలంగాణ ప్రజలు తమ సృజనాత్మకతకు, వ్యాపార దృక్పథానికి ప్రసిద్ధులు. ఈ రాష్ట్రం ధైర్యానికి, సంకల్పానికి,పోరాట స్ఫూర్తికి ప్రతీకగా నిలిచిన గొప్ప చరిత్ర, వైభవోపేతమైన సంస్కృతిని కలిగి ఉంది. వికసిత భారత్ అనే మన స్వప్నాన్ని సాకారం చేసే దిశగా తెలంగాణ అభివృద్ధి ప్రస్థానానికి కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందించడానికి కట్టుబడి ఉంది. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ మంచి ఆరోగ్యం, సుఖసంతోషాలూ, విజయాలూ కలగాలని ప్రార్థిస్తున్నాను' అంటూ మోదీ తన సందేశంలో పేర్కొన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా తెలంగాణ ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రజల ఉత్సాహభరితమైన సంస్కృతి, వారి అద్భుతమైన పారిశ్రామిక స్ఫూర్తితో రాష్ట్రం రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నతమైన ప్రగతి శిఖరాలను, సంపదను సాధించి.. దేశ కీర్తి ప్రతిష్టలను మరింత ఇనుమడింపజేయాలని ఆయన ఆకాంక్షించారు. 2014 జూన్ 2న ఆంధ్రప్రదేశ్ వాయువ్య ప్రాంతం నుండి విడిపోయి, సుదీర్ఘ ప్రజాస్వామ్య పోరాటాల ఫలితంగా భారతదేశంలో సరికొత్త రాష్ట్రంగా తెలంగాణ అవతరించిన సంగతిని ఈ సందర్భంగా జాతీయ మీడియా గుర్తుచేసింది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. విశిష్టమైన సంస్కృతి, అద్భుతమైన పారిశ్రామిక నైపుణ్యంతో దేశ గమనంలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తోంది. ఈ రాష్ట్రం మరిన్ని ప్రగతి శిఖరాలను అధిరోహిస్తూ, భారతదేశ కీర్తి ప్రతిష్టలను మరింత గొప్పస్థాయికి తీసుకెళ్లాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను. జై తెలంగాణ!' అంటూ ముగించారు.

# రాష్ట్రాలు రెండయినా జాతి ఒక్కటే

**మొదటి పేజి తరువాయి..**

పుష్కర కాలం పూర్తయిన సందర్భంగా యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు. జనసేన ఊపిరులూదుకున్నది తెలంగాణ గడ్డపైనే. ఈ నేల నుంచే వారసత్వంగా పోరాట పటిమను పుణికి పుచ్చుకున్నది. అణగారినవర్గాల సంక్షేమం, యువత ఆకాంక్షలు, వ్యక్తి స్వేచ్ఛకు విఘాతం కలిగితే గళం వినిపించే తెగువ తెలంగాణలో ఉంది. అటువంటి లక్షణం జనసేన శ్రేణుల్లోనూ నిండుగా ఉంది. ఘనమైన చారిత్రక, సాంస్కృతిక వారసత్వ సంపద విలసిల్లే తెలంగాణ రాష్ట్రం సమున్నతంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నాను. తెలంగాణ కోసం బలిదానం చేసిన ప్రతి ఒక్కరికీ అంజలి ఘటిస్తున్నాను' అంటూ పవన్ కల్యాణ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

## జాతీయ జెండాను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / జూన్ 2,( చట్టం బ్యూరో ) :** రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ జాతీయ జెండాను మంగళవారం ఆవిష్కరించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి జిల్లా కలెక్టర్ పూల మాల వేశారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించి.. జాతీయ జెండాను ఆవిష్కరించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. పలువురు విద్యార్థులకు నోట్ బుక్ లు అందజేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఏవో రాంరెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# జూన్ 4న కేరళలోకి నైరుతి రుతుపవనాలు

**మొదటి పేజి తరువాయి..**

ప్రవేశించేందుకు సిద్ధమవుతున్నాయి. భారత వాతావరణ శాఖ తాజా అంచనాల ప్రకారం జూన్ 4న కేరళ తీరాన్ని రుతుపవనాలు తాకే అవకాశం ఉంది. దీంతో దేశంలో అధికారికంగా వర్షాకాలం ప్రారంభం కానుంది. రుతుపవనాల రాకతో దక్షిణ భారత రాష్ట్రాల్లో వచ్చే ఆరు నుంచి ఏడు రోజుల పాటు విస్తృతంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ముఖ్యంగా కేరళలో భారీ నుంచి అతి భారీ వర్షాలు నమోదయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో 7 సెంటీమీటర్ల నుంచి 20 సెంటీమీటర్ల వరకు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. అరేబియా సముద్రం మీదుగా తేమతో కూడిన గాలులు బలపడుతుండటంతో రుతుపవనాల కదలిక వేగవంతమవుతోంది. దీని ప్రభావంతో కేరళతో పాటు తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశముందని హెచ్చరించింది. అయితే రుతుపవనాల ప్రారంభంతో పాటు పలు ప్రాంతాల్లో ప్రతికూల వాతావరణ పరిస్థితులు కూడా ఏర్పడే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించింది. దేశంలోని వాయువ్య, మధ్య, తూర్పు ప్రాంతాలతో పాటు దక్షిణ ద్వీపకల్ప ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈదురుగాలుల వేగం గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వరకు ఉండవచ్చని అంచనా వేసింది. దీంతో విద్యుత్ స్తంభాలు, తాత్కాలిక నిర్మాణాలు, వ్యవసాయ పంటలకు నష్టం కలిగే అవకాశం ఉందని పేర్కొంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, స్థానిక అధికారుల సూచనలు పాటించాలని సూచించింది. ఉత్తరాదిలోని ఢిల్లీ- ఎన్‌సీఆర్, రాజస్థాన్, పంజాబ్, హరియాణా రాష్ట్రాల్లో ఇటీవల నమోదైన తీవ్ర ఎండల నుంచి ఉపశమనం కొనసాగనుంది. ఆ ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు, ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. గత కొన్ని రోజులుగా అక్కడ గరిష్ఠ ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టినట్లు తెలిపింది. అదేవిధంగా మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ వంటి మధ్య భారత రాష్ట్రాల్లో కూడా వర్షాలు కురిసే అవకాశాలు కనిపిస్తున్నాయి. తూర్పు భారతదేశంలోని బిహార్, ఝార్ఖండ్, బంగాల్?లో రాష్ట్రాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇదిలా ఉండగా, తొలుత మే 26నే నైరుతి రుతుపవనాలు కేరళను తాకవచ్చునని ఐఎండీ అంచనా వేసింది. అయితే, ఆ అంచనాలను మే 29న సవరించి, తదుపరి వారంలో రావచ్చునని పేర్కొంది. మరోవైపు, వాతావరణంలో ఏర్పడిన ఎల్? నినో పరిస్థితుల వల్ల ఈసారి సాధారణం కంటే తక్కువ వర్షాలే కురుస్తాయని ఐఎండీ అంచనా వేసింది. పసిఫిక్? మహా సముద్ర ప్రాంతంలో ఎల్ నినో పరిస్థితులు ఏర్పడుతున్నాయని, జూన్?లో అవి బలహీనంగా ఉన్నా సెప్టెంబర్?లో బలపడే అవకాశం ఉందని తెలిపింది. మరోవైపు, తీవ్రమైన ఎండల ప్రభావంతో దేశం వేడెక్కిపోతోంది. మధ్యాహ్న సమయంలో ఎండ తీవ్రతకు బయటకు రావడానికి జనం బెంబేలెత్తిపోతున్నారు. అయితే, ఎండలతో అల్లాడిపోతున్న ప్రజానీకానికి మరికొన్ని రోజులపాటు నిరీక్షణ తప్పేలా లేదని వాతావరణ శాఖ చెబుతోంది. మరోవైపు, రెండుమూడు రోజుల తర్వాతైనా రుతుపవనాలు కేరళకు వస్తాయా అని కొందరు నిపుణులు అనుమానం వ్యక్తంచేస్తున్నారు. ఇక, రుతుపవనాల రాకతో వాతావరణ శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. కేరళలోని పలు ప్రాంతాల్లో ఆరెంజ్?, ఎల్లో అలర్ట్? జారీ చేశారు. మొత్తం 9 జిల్లాల్లో ఎల్లో అలర్ట్? జారీ చేశారు. ఈ నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు.

# మరోసారి తీవ్రస్థాయికి ఉద్రిక్తతలు

**మొదటి పేజి తరువాయి..**

చేరుకున్నాయి. లెబనాన్‌లో ఇజ్రాయెల్ తన సైనిక చర్యలను మరింత విస్తృతం చేయడాన్ని నిరసిస్తూ.. అమెరికాతో మధ్యవర్తుల ద్వారా జరుగుతున్న దౌత్యపరమైన చర్చలను ఇరాన్ సోమవారం రద్దు చేసుకుంది. ఈ మేరకు ఇరాన్ అధికారిక వార్తా సంస్థ 'తస్నిమ్' ఒక ప్రకటన విడుదల చేసింది. పశ్చిమ ఆసియాలో యుద్ధాన్ని ముగించడానికి జరుగుతున్న దౌత్యపరమైన ప్రయత్నాలు పూర్తిగా స్తంభించిపోవడంతో ఇరాన్ చర్చల బృందం ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు సదరు వార్తా సంస్థ పేర్కొంది. ఈ చర్చల నిలిపివేతపై ఇరాన్ ప్రతినిధులు స్పందిస్తూ.. "లెబనాన్‌లో ఇజ్రాయెల్ నిరంతరం సాగిస్తున్న అకృత్యాల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నాం. కాల్పుల విరమణ ఒప్పందానికి లెబనాన్ అంశం ఒక ముఖ్యమైన ముందస్తు షరతు. కానీ ఇప్పుడు లెబనాన్‌తో సహా అన్ని రంగాలలోనూ ఈ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఇజ్రాయెల్ ఉల్లంఘించింది. అందుకే మధ్యవర్తుల ద్వారా అమెరికాతో జరుపుతున్న చర్చలను, పత్రాల మార్పిడిని ఇరాన్ బృందం తాత్కాలికంగా నిలిపివేస్తోంది" అని తస్నిమ్ నివేదించింది.ఆక్రమిత ప్రాంతాల నుండి ఇజ్రాయెల్ దళాలు పూర్తిగా వెనక్కి వెళ్లాలని, అలాగే గాజా, లెబనాన్‌లలో సైనిక చర్యలను పూర్తిగా నిలిపివేయాలనే తమ డిమాండ్లు నెరవేరే వరకు అమెరికాతో దౌత్యపరమైన చర్చలను తిరిగి ప్రారంభించే ప్రసక్తే లేదని ఇరాన్ స్పష్టం చేసింది. ఈ నిర్ణయానికి కొద్దిసేపటి ముందే ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాక్చీ సోషల్ మీడియా వేదికగా అమెరికా, ఇజ్రాయెల్‌లను హెచ్చరించారు. లెబనాన్‌లో ఉద్రిక్తతలు పెంచడం అంటే.. అమెరికాతో కుదిరిన విస్తృత కాల్పుల విరమణ నిబంధనలను ఉల్లంఘించడమే అవుతుందని ఆయన స్పష్టం చేశారు. "ఇరాన్-అమెరికా మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం అనేది నిస్సందేహంగా లెబనాన్‌తో సహా అన్ని రంగాలకు వర్తిస్తుంది. ఏదైనా ఒక రంగంలో దీనిని ఉల్లంఘిస్తే, అది అన్ని వైపులా ఉల్లంఘించినట్లే అవుతుంది. దీనివల్ల వచ్చే పరిణామాలకు అమెరికా, ఇజ్రాయెల్ దేశాలే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుంది." అని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాక్చీ పేర్కొన్నారు. అమెరికాతో దౌత్య సంబంధాలు తెంచుకోవడంతో పాటు, ఇరాన్ తన కూటమి దేశాలతో కలిసి అంతర్జాతీయంగా అత్యంత కీలకమైన 'స్ట్రెయిట్ ఆఫ్ హార్ముజ్'ను పూర్తిగా స్తంభించిపోయేలా చేయడానికి కార్యాచరణ సిద్ధం చేసినట్లు ప్రకటించింది.దీనితో పాటు ఎర్రసముద్రంలోని 'బాబ్ ఎల్ మండేబ్'జలసంధి లోనూ ఇతర వ్యూహాత్మక పంథాలను అస్త్రాలుగా మార్చి, ఇజ్రాయెల్ మరియు దానికి మద్దతు ఇస్తున్న దేశాలను ఆర్థికంగా, సైనికంగా 'శిక్షించాలని' ఇరాన్ కూటమి నిర్ణయించింది. గాజా, లెబనాన్‌లలో ఇజ్రాయెల్ క్రూరమైన ఆర్మీ ఆపరేషన్లను తక్షణమే ఆపాలని, లేదంటే ఈ ప్రతిఘటన మరింత తీవ్రంగా ఉంటుందని ఇరాన్ పట్టుబడుతోంది. ఈ పరిణామాల వల్ల అంతర్జాతీయ చమురు సరఫరాకు మరియు ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# బెంగాల్‌లో ట్రీట్మెంట్ అందడం లేదు

**మొదటి పేజి తరువాయి..**

భద్రతా వ్యవస్థలో కావాలనే లోపం చేశారని ఆరోపించారు. ఇదే బీజేపీ చెప్పే ప్రజాస్వామ్యం. ఎన్నికల ఫలితాలు వచ్చి నెల కూడా కాలేదు, పోలీసులు ఎక్కడా కనిపించడం లేదని అభిషేక్ అన్నారు. అభిషేక్ బెనర్జీ తనతో ఉన్న భద్రతా సిబ్బంది దాడి గురించి పోలీసు ఉన్నతాధికారులకు సమాచారం అందించారని, అయినప్పటికీ కావాల్సినంత పోలీసు బలగాలు సంఘటనా స్థలానికి చేరుకోలేదని ఆరోపించారు. భద్రతా అధికారులు నిరంతరం సమాచారం ఇస్తున్నా పోలీసులు రాకపోతే, ఈ ఘటన జరగాలని ఉన్నతాధికారులు కోరుకున్నారని తేలిపోయిందన్నారు. మా దగ్గర అన్ని ఆధారాలు ఉన్నాయి, మేము కోర్టును ఆశ్రయిస్తాం అన్నారు. అభిషేక్ బెనర్జీపై జరిగిన దాడిని ప్రజాస్వామ్యంపై దాడిగా రాహుల్ గాంధీ అభివర్ణించారు. టీఎంసీ ఎంపీపై దాడి కేవలం ఒక వ్యక్తిపై దాడి కాదని, ఇది ప్రజాస్వామ్యం, ప్రజల తీర్పుపై దాడిగా పేర్కొన్నారు. ఇది బీజేపీ ప్రతీకార రాజకీయాలకు ఉదాహరణ అని అన్నారు.మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కూడా ఈ ఘటనపై తీవ్రంగా స్పందించారు. బెంగాల్‌లో పాలకులు హంతకులుగా మారారు, ఇలాంటి పనులు చేయడానికి బీజేపీ సిగ్గుపడాలన్నారు. బెంగాల్‌లో డాక్టర్లు సైతం బీజేపీ నేతల మాటలు వింటున్నారని, తన మేనల్లుడు అభిషేక్ బెనర్జీకి చికిత్స అందించడం లేదని ఆరోపించారు. ప్రభుత్వం నుంచి ఆదేశాల కోసం డాక్టర్లు ఎదురుచూస్తున్నారని, ఓ ఎంపీకి ట్రీట్మెంట్ కూడా ఇప్పించలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. అవసరమైతే అభిషేక్ బెనర్జీని హైదరాబాద్‌కు తరలించి మెరుగైన వైద్యం అందిస్తామని రాహుల్ గాంధీ మాటిచ్చారని మమత తెలిపారు. దాడి చేసిన వారు తనపై ఇటుకలు, రాళ్లు, గుడ్లు విసిరారని, దాంతో తనకు గాయాలయ్యాయని ఎంపీ అభిషేక్ తెలిపారు. కంటికి ఇటుక తగిలి గాయమైంది. కన్ను సరిగ్గా తెరవలేకపోతున్నాను. హెల్మెట్ ధరించకపోతే తన తల రెండు ముక్కలయ్యేదన్నారు. మీరు నన్ను చంపవచ్చు.. కానీ నా ధైర్యాన్ని, పోరాటాన్ని మాత్రం అణచివేయలేరని అన్నారు. ఎంపీ డెరెక్ ఓబ్రియన్ కేంద్ర ప్రభుత్వం, హోం మంత్రిత్వ శాఖపై ప్రశ్నలు లేవనెత్తారు. ఇటీవల బెంగాల్‌లో ఓట్ల లెక్కింపు రోజున అభిషేక్ బెనర్జీ భద్రతను ఎందుకు తొలగించారని ప్రశ్నించారు. ప్రతిపక్షంలో పెద్ద పార్టీకి చెందిన పార్లమెంటరీ నేతపై దాడి జరగడం తీవ్రమైన విషయమని అన్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఈ ఘటనను ఖండించారు. రాజకీయ విభేదాలు ఎప్పుడూ హింసకు దారి తీయకూడదని సూచించారు. ఒక ప్రముఖ ప్రతిపక్ష పార్టీలో కీలక నేతకు తగినంత భద్రత కల్పించకపోవడం ఆందోళన కలిగించే విషయం అన్నారు.

# తొర్రూర్ మండల ఉప సర్పంచ్‌ల నూతన కమిటీ ఎన్నిక...

- **తొర్రూరు మండల ఉపసర్పంచ్ ల అధ్యక్షులుగా అల్లంనేని అనిల్ రావు.**
- **ఉపాధ్యక్షులుగా పంజాల మహేష్..**
- **పోడకంటి సరస్వతిశేఖర్.**

**మహబూబాబాద్ జిల్లా తొర్రూర్,జూన్ 02 (చట్టం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ఉపసర్పంచ్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోట్ల కార్తీక్ ఆదేశాల అనుసారం తొర్రూర్ మండల ఉపసర్పంచ్ల నూతన కమిటీని,ఉపసర్పంచ్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చీకటి కరుణాకర్ అధ్యక్షతన మంగళవారం మాటేడు గ్రామంలో ఎన్నుకోవడం జరిగింది. ఉపసర్పంచ్ల మండల అధ్యక్షుడిగా వెలికట్టే గ్రామానికి చెందిన అల్లంనేని అనిల్ రావు, ఉపాధ్యక్షులుగా గుర్తురు గ్రామానికి చెందిన పంజాల మహేష్ మరియు చీకటయపాలెం గ్రామానికి చెందిన



పోడకంటి సరస్వతి శేఖర్ లు, వర్కింగ్ ప్రెసిడెంట్గా కానాపురం గ్రామానికి చెందిన బచ్చలి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శిగా చర్లపాలెం గ్రామానికి చెందిన జినిగా రవీందర్రెడ్డి, సహాయ కార్యదర్శిగా మడిపల్లి గ్రామానికి చెందిన మనిషా ఉపేందర్ రెడ్డి, అధికార ప్రతినిధిగా కర్కాల గ్రామానికి చెందిన ఎర్ర సమత హరీష్, సలహాదారిగా కంటయపాలెం గ్రామానికి చెందిన జితేందర్ రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన తొర్రూర్ మండల ఉపసర్పంచ్ అధ్యక్షుడు అల్లం నేని అనిల్ రావు మాట్లాడుతూ, నాపై నమ్మకంతో నన్ను తొర్రూరు మండలం ఉపసర్పంచ్ల అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు తొర్రూరు మండల ఉప సర్పంచ్ల అందరికీ ప్రత్యేకత కృతజ్ఞతలు తెలియజేశారు.

ఇప్పటినుండి మన ఉపసర్పంచ్ సంఘంలో ఏ ఒక్కరికి చిన్న సమస్య ఏర్పడిన ముందుండి ఆ సమస్య పరిష్కారం కోసం పోరాడుతానని తెలిపారు.

మన హక్కులకై అందరం కలిసికట్టుగా ముందుకు నడవాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్లు దీకొండ సుధాకర్, కొండ సతీష్, ఏనుగంటి మురళి, జాటోత్ సోమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు అందిస్తాం..

- **సొంతింటి కలను నెరవేర్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే..**
- **నాడైనా.. నేడైనా.. ప్రజల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం..**
- **కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్ రావు**
- **చింతకుంట, ఆరెపల్లి, బద్దిపల్లిలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను పరిశీలన**

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా/ జూన్ 2 ,(చట్టం బ్యూరో ) :** అర్హులైన ప్రతి పేద కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్ అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. కరీంనగర్ నగర పాలక సంస్థ పరిధిలోని చింతకుంట, ఆరెపల్లి, కొత్తపల్లి మండలం బద్దిపల్లిలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్ రావు మంగళవారం సాయంత్రం కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా చింతకుంటలో నిర్మాణంలో ఉన్న ఇండ్ల పురోగతిని సమీక్షించారు. ఇప్పటివరకు ఎంత మేర పనులు పూర్తి అయ్యాయి, ఇంకా చేపట్టాల్సిన పనులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆరెపల్లి, బద్దిపల్లిలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను పరిశీలించి మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని పేర్కొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంలో మిగిలి ఉన్న పనుల వివరాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి త్వరగా పూర్తి చేయించేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. చింతకుంటలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను త్వరలోనే ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేస్తుందని, అర్హత ఉన్న ప్రతి పేద కుటుంబానికి గృహం అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. నాడైనా నేడైనా సొంతింటి కలను నెరవేర్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న,





కార్పొరేటర్లు గంట కళ్యాణి శ్రీనివాస్, గుమ్మడి రాజ్‌కుమార్, ఆకుల నందిని ఉదయ్, కాంగ్రెస్ నాయకులు అర్ష మల్లేశం, ఖదీర్ షా ఖాన్, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా అమ్మకాలపై రైతు సేవా కేంద్రాల సిబ్బందికి శిక్షణ

**ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం మే 2 చట్టం ప్రతినిధి :** ఖరీఫ్ – 2026 నుండి APAIMS 2.O APP ద్వారా యూరియా అమ్మకాలు పై ఎాూూ ఎనూ లకు శిక్షణ ఈ సంవత్సరము ఖరీఫ్ సీజను నుండి రైతులకు APAIMS 2.O APP సిఫారసు మేరకే యూరియా అమ్మకాలు జరుగుతాయని మండల వ్యవసాయాధికారి జీ. భవాని తెలియచేసారు. ూూూ×మీూ 2.ూ ూూూ గురించి రైతు సేవా కేంద్రాల సిబ్బంది కి శిక్షణా కార్యక్రమము నిర్వహించారు. ఖరీఫ్ – 2025 పంట కాలములో నమోదు చేసిన పంట వివరాల ఆధారంగా రైతులకు యూరియా మరియు ణూూ ఎరువులు పంపిణీ చేయబడతాయని తెలియచేసారు. ఈ App కు Webland లోని ROR, ROFR, CCRC లో ఉన్న రైతుల



వివరములను జతపరచి రైతు కు ఉన్న భూమి ప్రకారము ఆ పొలము లో ఏ రకము పంట నమోదు జరిగినది అన్న వివరములను అనుసంధానము చేసి ఆ పంటకు కావలసిన మేరకే యూరియా అమ్మకాలు ఆధార్ బయోమెట్రిక్ విధానము లో జరుగుతాయని తెలియచేసారు.

రైతుకి తనకి అవసరమైన యూరియా మరియు DAP ఎరువులు మూడు విడతల్లో ఇవ్వడం జరుగుతుంది. ఒక విడత తీసుకొన్న తరువాత రెండో విడతకు 20 రోజుల తరువాత ఇవ్వటం జరుగుతుంది. కావున రైతులందరూ తమ తమ రైతు సేవా కేంద్రము భాద్యుల ద్వారా పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని తెలియచేసారు. ఈ విధముగా రైతులందరూ యూరియా మరియు ణూూ ఎరువులను ను ూూూ×మీూ 2.ూ ూూూ ద్వారా ూూజూ మరియు =ఘుఅశ్రీ డీలర్ల వద్ద నుండి కొనుగోలు చేసుకోవాలని తెలియచేసారు. ఈ విధముగా రైతులు యూరియా ను మోతాదు కు మించి వాడకుండా అవసరము మేరకే వాడుకోవాలని సూచించారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- "తెలంగాణ ఆవిర్భావ వేడుకల సందడి.. ఎండపల్లిలో రెపరెపలాడిన త్రివర్ణ పతాకం"
- "తెలంగాణ అభివృద్ధి పథంలో ప్రజాసేవే లక్ష్యం -- అధికారులు"



**ఎండపల్లి, జూన్ 2: చట్టం . :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. మండలంలోని తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీఓ కార్యాలయాల్లో మంగళవారం ఉత్సాహభరిత వాతావరణంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఎడ్ల అనిల్ కుమార్, ఎంపీడీఓ కృపాకర్ తెలంగాణ తల్లి, ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కొబ్బరికాయలు కొట్టి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి అధికారులకు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాట్లాడిన అధికారులు తెలంగాణ రాష్ట్ర సాధన వెనుక ఉన్న త్యాగాలను స్మరించుకుంటూ, రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్ని రంగాల్లో సాధించిన ప్రగతిని వివరించారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని పేర్కొంటూ, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు, ఉద్యోగులు నిబద్ధతతో పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీఓ కార్యాలయం సిబ్బందితో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. దేశభక్తి నినాదాలు, తెలంగాణ గౌరవ గీతాల నడుమ వేడుకలు ఉత్సాహంగా సాగి, మండల కేంద్రంలో పండుగ వాతావరణాన్ని తలపించాయి.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం





**పెగడపల్లి, జూన్ 02 ( చట్టం న్యూస్ ):** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల పరిధిలోని అయితుపల్లి గ్రామంలో సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ వద్ద వార్డ్ మెంబర్స్, సెక్రటరీ,మహిళా సంఘం వివో లు, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు,తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు అనంతరం జాతీయ జెండా ఆవిష్కరించిన సర్పంచ్ మేకల అంజమ్మ, అనంతరం తెలంగాణ తల్లి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. "తెలంగాణ అనేది కేవలం ఒక రాష్ట్రం కాదు.. అది త్యాగాల ఫలితం, ఆత్మగౌరవానికి ప్రతీక. . ఈ కార్యక్రమంలో సర్పంచి మేకల అంజమ్మ, వార్ నెంబర్స్, ఎండి హసీనా రజాక్, తడగొండ రాజు, తడగొండ పద్మ సాగర్, కూన కుమార్, గ్రామ పంచాయతీ సెక్రెటరీ మంజుల, మహిళా సంఘం వివో లు శారద, విమల, అంగన్వాడి టీచర్లు అంజమ్మ, మిర్యాని, ఆశ వర్కర్లు నిర్మల, గ్రామపంచాయతీ సిబ్బంది కుమార్, అంజయ్య, రాజయ్య, విద్యార్థినిలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యోగుల పదవీ విరమణ 62 ఏళ్లకు పెంపు

### దస్త్రంపై సంతకం చేసిన సిఎం చంద్రబాబు

అమరావతి,జూన్1 : రాష్ట్రంలో15 వేల మంది ఉద్యోగులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ప్రభుత్వ రంగ సంస్థలు, గురుకుల, సొసైటీ పాఠశాల ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు 60 నుంచి 62 ఏళ్లకు పెంచేందుకు రంగం సిద్ధమైంది. అందుకు సంబంధించిన దస్త్రానికి ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారు. త్వరలోనే క్యాబినెట్‌కు పంపే అవకాశం ఉంది. ప్రభుత్వ నిర్ణయంపై ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వేలాది మంది ఉద్యోగులకి ఊరట లభించిందని ఆయా సంఘాల సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌తోపాటు అధికారులకు ఏపీ ఎన్జీవో సంఘం అధ్యక్షుడు విద్యాసాగర్ కృతజ్ఞతలు తెలిపారు.

## అగ్నిప్రమాదంలో దెబ్బతిన్న మామిడి తోటను పరిశీలించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి...



**మహబూబాబాద్ జిల్లా తొర్రురు, జూన్ 2 (చట్టం న్యూస్) :** మహబూబాబాద్ జిల్లా తొర్రురు మండలం మాటెడు గ్రామంలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో నాగరబోయిన విజయ వెంకన్న కు చెందిన సుమారు 25 ఎకరాల మామిడి తోట పూర్తిగా దెబ్బతినడంతో, ఈ విషయం తెలుసుకున్న స్థానిక శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి మంగళవారం రోజు ఘటన స్థలానికి వెళ్లి తోటను పరిశీలించారు.. అగ్నిప్రమాదంతో జరిగిన నష్టాన్ని రైతు కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే, కాలిపోయిన మామిడి చెట్లను పరిశీలించి రైతులకు జరిగిన నష్టం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం అక్కడి నుంచే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వెంటనే ఘటనపై పూర్తి నివేదిక సిద్ధం చేసి బాధిత రైతుకు ప్రభుత్వ పరంగా న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. రైతులు ఎన్నో కష్టాలు పడి పెంచుకున్న పంటలు మరియు తోటలు ఇలాంటి ప్రమాదాల్లో నష్టపోవడం బాధాకరమని అన్నారు. ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని, బాధిత కుటుంబానికి తగిన సహాయం అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, రైతులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## భారాస పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఎండపల్లి,జూన్ 2: చట్టం. :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షులు సింహాచలం జగన్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సింహాచలం జగన్ మాట్లాడుతూ, అనేక ఉద్యమాలు, త్యాగాలు, పోరాటాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడుతూ రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ జెలందర్ రెడ్డి, కృష్ణారెడ్డి, రాజారాంపల్లి మాజీ ఎంపీటీసీ మల్లేశం, ఉప సర్పంచ్‌లు జానీ, చిరంజీవి, మొగిలి, నారాయణ తదితరులు పాల్గొన్నారు. అలాగే పలువురు సర్పంచ్‌లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి, అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ నాయకులు నివాళులర్పించారు.

## అమరవీరులకు ఘన నివాళి



**కొడిమ్యాల, జూన్ 2(చట్టం) :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం మండల కేంద్రంలో కడమేడ కళాసాహితీ సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు అమరవీరుల స్థూప చిత్రపటానికి పూలమాల వేసి కొవ్వొత్తులతో నివాళులర్పించారు. అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ..ఎందరో విద్యార్థుల బలిదానం వల్ల తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని వారి త్యాగాన్ని ప్రతి ఒక్కరూ స్మరించుకొని వారి ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కడమేడ కళాసాహితి అధ్యక్షులు మల్లారపు రాజయ్య, ఇనుగంటి సత్యానందం, డా.పి.తిరుపతి, వెంకటేశ్వరరావు, కరుణాచారి, ప్రసాద్, గంగాచారి, అంజయ్య, స్వామి, శ్రీనివాస్, అనిల్ కుమార్, పొచమల్లు,రాజు తదితరులు పాల్గొన్నారు.

## తడగొండ పోచమ్మ తల్లికి సారెను సమర్పించిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



**బోయిన్ పల్లి మండలం / జూన్ 2,( చట్టం బ్యూరో ):** దేవుడిని ఆరాధించడం వలన సకల బాధల నుండి విముక్తి పొందుతామని మరియు సంతృప్తికరమైన జీవితాన్ని అనుభవించగలుగుతామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఁ విఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు "అల్ఫోర్స్" డాక్టర్ వి.నరేందర్ రెడ్డి తడగొండలోని పోచమ్మ ఆలయంలో గల పోచమ్మ తల్లికి సమర్పించిన సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎచీ= ఫౌండేషన్ సభ్యులు దయ్యాల రాజశేఖర్ , ఆలయ అర్చకులు సాయిరాం శర్మ మరియు తదితరులు పాల్గొన్నారు

## అమరుల త్యాగాలు మరువలేనివి

- కెసిఆర్ తోనే తెలంగాణ సాధ్యమైంది
- మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ లెంకల సత్యనారాయణ రెడ్డి



**బోయిన్ పల్లి మండలం/జూన్ 2 ,(చట్టం బ్యూరో) :** బోయిన్ పల్లి మండల కేంద్రంలో జరిగిన తెలంగాణ అవతరణ దినోత్సవం వేడుకలలో బోయిన్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లెంకల సత్యనారాయణ రెడ్డి పాల్గొని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. తదనంతరం జండా కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లెంకల సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్ర కళ కెసిఆర్ తోనే సాధ్యమైందని కెసిఆర్ పోరాటం తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మరువరు అని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పరిచిన మహోన్నత నాయకుడు కేసీఆర్ అని కెసిఆర్ చేసిన అనేకమైన కార్యక్రమాలు ప్రజలకు ఎంతో గాను ఉపయోగపడ్డాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం మరోసారి అభివృద్ధి రాష్ట్రంగా ముందుకు వెళ్లాలంటే ప్రజలందరూ బి.ఆర్.ఎస్ పార్టీకి పట్టం కట్టాలని కెసిఆర్ తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు బిఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

## క్వారీలో అదుపుతప్పిన టిప్పర్

### ప్రమాదంలో ఇద్దరు వలస కార్మికులు మృతి



**భూదాన్ పోచంపల్లి, జూన్ 2 (చట్టం ప్రతినిధి) :** డీజిల్ డ్రమ్ముల లోడుతో క్వారీలోకి వెళ్తున్న టిప్పర్ అదుపుతప్పి బోల్తాపడడంతో ఇద్దరు వలస కార్మికులు మృతి చెందిన ఘటన మండల పరిధిలోని దేశ్ముఖి గ్రామ పరిధిలోని శివగంగ అగ్రి గేట్స్ కషర్ మిల్లులో చోటుచేసుకుంది. ఎస్సై లైలా తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం ఉదయం ఏడు గంటలకు సమయంలో డీజిల్ డ్రమ్ముల లోడుతో క్వారీలోకి వెళుతున్న టిప్పర్ అకస్మాత్తుగా బోల్తాపడడంతో లారీలో ప్రయాణిస్తున్న జార్ఖండ్ కు చెందిన నిరంజన్ 21, సతీష్ కుమార్ 22 తీవ్ర గాయాలయ్యాయి వెంటనే మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ కు తరలించారు. చికిత్స పొందుతూ ఇద్దరు కార్మికులు మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న ఎస్సై లైలా కేసు నమోదు చేసుకొని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం.

- తహసిల్దార్ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న
- తాహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి



**భూదాన్ పోచంపల్లి ; జూన్ 02 (చట్టం ప్రతినిధి) :** మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు. పురపాలక, మండల వ్యాప్తంగా మంగళవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి జెండాను ఆవిష్కరించారు . మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో విజయ జెండాను ఆవిష్కరించారు, పోచంపల్లి పోలీస్ స్టేషన్లో ఎస్సై భాస్కర్ రెడ్డి, పిఎసిఎస్ పోచంపల్లిలో చైర్మన్ కందడి భూపాల్ రెడ్డి, బి ఆర్ ఎస్ మండల పట్టణ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మండల పట్టణ శాఖ అధ్యక్షులు పాటి సుధాకర్ రెడ్డి, సీత వెంకటేశ్వర్లు జెండా ఆవిష్కరించగా, కాంగ్రెస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆవిర్భావ దినోత్సవంలో అధ్యక్షుడు లవకుమార్ జెండాను ఆవిష్కరించారు. అన్ని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో సర్పంచులు, ప్రభుత్వ కార్యాలయంలో అధికారులు జెండాను ఆవిష్కరించి ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామపంచాయతీలో పరిశుద్ధ సిబ్బందికి గ్లౌజులు శానిటేషన్ సామాగ్రిని పంపిణీ చేశారు.



# పెట్రోల్ రేషనింగ్ పెడితేనే మేలు !

చమురు మంటలు చల్లారేలా లేవు. ఇప్పటికే వరుసగా నాలుగుసార్లు పెట్రో ధరలను పెంచేశారు. వాణిజ్య సిలిండర్ ధరలు అమాంతంగా పైకి ఎగబాకాయి. పెట్రో సంక్షోభం ఇంకెన్నాళ్లో తెలియదు. అంతర్జాతీయం గా ముడి చమురు ధరలు పెరగడంతో భారత్ లాంటి దేశాలకు గుదిబండగా మారింది. ధరల దాడి ఇప్పట్లో ఆగేలా లేదు. పొదుపు మంత్రం పాటించిన ప్రధాని మోడీ అన్నింటా విఫలం అవుతోంది. పొదుపు ప్రభుత్వంలో కానరావడం లేదు. ధరలను అదుపు చేసే చిత్తశుద్ది కనిపించడం లేదు. పెట్రో ధరలతో అన్ని వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ఉప్పులు, పప్పులు మొదలుకుని అన్నీ పెరుగుతున్నాయి. వంటనూనెల ధరలు సలసల కాగుతున్నాయి. వీటిపై సమీక్షించాల్సిన కేంద్రం మిన్నకుంది. పెట్రో ఉత్పత్తుల ధరలు పెరిగినా, వాటి డిమాండ్ తగ్గడం లేదు. ఎందుకంటే ప్రతి ఒక్కరికీ పెట్రో, డీజిల్, గ్యాస్ అనివార్యం అయ్యింది. పెట్రో ఉత్పత్తుల ధరలు పెరిగడంతో వినియోగదారులు వేరే సరుకుల కొనుగోలు తగ్గించి పెట్రో ఉత్పత్తులను కొనుగోలు చేస్తారు. అందుచేత పెట్రో ఉత్పత్తుల ధరలు పెరిగి నప్పుడు వాటి డిమాండ్ తగ్గకపోగా ఇతర సరుకుల డిమాండ్ పడిపోతుంది. దాని ఫలితంగా ఆర్థిక వ్యవస్థ మాంద్యం దిశగా అడుగులు వేస్తుంది. చమురు ఉత్పత్తుల సరఫరా ఎంతగా తగ్గితే అంతగా వాటి ధరలు పెరుగుతాయి. తగ్గిపోయిన సరఫరాకు తగ్గట్టు వాటి డిమాండ్ తగ్గిపోవాలంటే అంత ఎక్కువగా వాటి ధరలు పెరగాలి. అప్పుడు ఆర్థిక వ్యవస్థ అంత తీవ్రంగా మాంద్యంలో కూరుకుపోతుంది. దీనిపై ఆర్‌బిఐ గానీ, కేంద్రం కానీ సమీక్షించి చర్యలకు ఉపక్రమించడం లేదు. పశ్చిమాసియాలో సాగుతున్న యుద్ధంతో ప్రపంచ ముడి చమురు ధరలు బ్యారెల్‌కు 100 డాలర్ల మార్కు దాటేసింది. ప్రజలపైకి పెరిగిన చమురు భారాలను నెట్టడం అనివార్యంగా అనుసరిస్తున్నారు. ధరలు పెంయడం మినహా మిగతా చర్యలపై కేంద్రంలోని ఏ పాలకులు ఆలోచన చేయడం లేదు. దేశ ఆర్థిక వ్యవస్థ గురించి వారి అవగాహన రాహిత్యం ఇందుకు ఉదాహరణగా చెప్పుకోవాలి. చమురు ధరలు పెరగడం అనేది దాని సరఫరా తగ్గినందువలన సంభవించేది కాదు. నిజానికి ఇప్పుడు ఒకవైపు యుద్ధం కొనసాగుతున్నా, చమురు నిల్వలు సరఫరాను కొనసాగించగల స్థాయిలోనే ఉన్నాయి. చమురు నిల్వలకు కొరత ఏర్పడబోతుందన్న అంచనాలతో ధరలు పెంచేస్తున్నారు. సరఫరా తగ్గడం, అంతర్‌ఆజతీయంగా బ్యారెల్ ధరలు పెరగడంతో ఆ భారం ప్రజలపై నెట్టేస్తున్నారు. వాస్తవానికి ఆర్థిక మాంద్యం వల్లే చమురు సరఫరాకు, డిమాండ్‌కు మధ్య సమతూకం ఏర్పడుతుంది. పెట్రో కొరత ఏర్పడినప్పుడు విచ్చలవిడి వినయోగాన్ని అదుపు చేయాలి. ప్రధానంగా సంపన్న వర్గాల వినియోగాన్ని నియంత్రించాలి. చమురు దిగుమతులు తగ్గినప్పుడు ఆ ప్రభావం వలన వినిమయం కూడా తగ్గిపోయి, ప్రత్యామ్నాయాల వైపు దృష్టి మళ్ళి దేశీయ ఉత్పత్తుల కోసం డిమాండ్ పెరుగుతుంది. దేశ ఆర్థిక వ్యవస్థ మీద ఈ విధానం ప్రభావం చూపుతుంది. ప్రపంచవ్యాప్తంగా చమురు ధరలు పెరిగినప్పుడు దేశీయంగా పెట్రో ఉత్పత్తుల ధరలను పెంచకపోతే ఆ పెట్రో ఉత్పత్తులను దేశీయంగా ఉత్పత్తి చేసేవారు. పంపిణీ చేసేవారు నష్టపోతారు. ఆ నష్టాన్ని ప్రభుత్వం సబ్సిడీ ద్వారా భరించవచ్చు. అప్పుడు చమురు దిగుమతులకు మనం డాలర్ల రూపంలో చెల్లించవలసినది 8 శాతం పెరుగుతుంది. పెట్రో ఉత్పత్తుల రేషనింగ్ ద్వారా సంపన్నుల వినిమయాన్ని అదుపు చేస్తే అప్పుడు వారి వినిమయం వేరే ఉత్పత్తులవైపు మరలుతుంది. ఉపాధి కూడా పెరగవచ్చు. అంతే కాదు, శ్రామిక ప్రజల కొనుగోలు శక్తి, జీవన ప్రమాణాలు పడిపోకుండా నిలబడతాయి. కేవలం సంపన్నుల వినిమయాన్ని మాత్రమే రేషనింగ్ ద్వారా అదుపు చేస్తే దానివల్లే పెట్రో వినిమయం అవసరమైన మోతాదు మేరకు తగ్గిపోతుందని కూడా చెప్పలేము. ఇది అందరికీ వర్తించాలి. ఇక్కడ మోడీ ప్రకటించిన పొదుపును అందరూ పాటించేలా తప్పనిసరి చేయాలి. పెట్రో ఉత్పత్తుల ధరలను పెంచడం గాని, తద్వారా కోట్లాదిమంది ప్రజల మీద భారాలను మోపడం కాని, దేశ ఆర్థిక వ్యవస్థలో మాంద్యం పెరగడానికి దోహదపడుతుంది. పెట్రో ఉత్పత్తుల ధరలు పెరగడంతో, తక్కిన ఉత్పత్తుల వినియోగం బాగా తగ్గిపోయింది. పైగా వినియోగదారులే పెట్రో ధరల పెంపు భారాన్ని కూడా భరించవలసి వచ్చింది. దాంతో సర్వత్రా ద్రవ్యోల్బణ పరిస్థితులు నెలకొన్నాయి. ఢిల్లీలో కాలుష్యాన్ని కంట్రోల్ చేయడానికి వాహనాలపై ఆంక్షలు విధించారు. ఇప్పుడు పెట్రోల్ కోసం కూడా ఇలా అంక్షలు విధించి ప్రజలను భాగస్వాములను చేయాలి. తగిన పద్ధతిలో కట్టుదిట్టంగా దానిని అమలు చేయడం సాధ్యమే. ఇలా చయడంతో పాటు, కాలర్ల అమ్మకాలనపైనా ఆంక్షలు విధించాలి. దీంతో పెట్రో ఆదాతో పాటు, కాలుష్యం కూడా తగ్గగలదు. ఎన్నో ప్రత్యామ్నాయ పద్ధతులను అధ్యయనం చేయాల్సి ఉంది. అప్పుడే ధరల భారాన్ని ప్రజలపై పడకుండా చూడవచ్చు. నిల్వలు కరిగిపోకుండా చేయవచ్చు.

## టీజీబీసీఎల్ ఎక్సైజ్ ఐఎంఎఫ్ఎల్ డిపోలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...





**మేడిపల్లి జూన్ 2(చట్టం) :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా టీజీబీసీఎల్ ఎక్సైజ్ ఐఎంఎఫ్ఎల్ డిపోలో మంగళవారం ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చీఫ్ మేనేజర్ జి.టి. జీవన్ జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు.
ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సూపర్‌వైజరీ ఆఫీసర్ సతీష్, ఏఎస్‌ఓలు బాలచందర్ నాయక్, అష్రఫ్ అలీ, సురేందర్ రెడ్డి, సూర్య, నరేందర్ తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఉద్యోగి తమ వంతు బాధ్యతతో కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# తెలంగాణ కోటి రత్నాలవీణ

- ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
- సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్స్‌లో నిర్వహణ
- అమరవీరుల స్థూపానికి నివాళి అర్పించిన సీఎం



**హైదరాబాద్, జూన్ 2** : తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా నిరుద్యోగ యువతకు సీఎం రేవంత్ రెడ్డి గుడ్ న్యూస్ చెప్పారు. త్వరలోనే పలు జాబ్ నోటిషికేషన్లను టీజీపీఎస్సీ విడుదల చేస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమానికి, అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం సమ ప్రాధాన్యం ఇస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ఇక్కడ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో వైభవంగా నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు తెలంగాణ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సీఎం... రాచరికాన్ని, పెత్తనాన్ని తెలంగాణ సమాజం ఎప్పటికీ సహించదన్నారు. ప్రత్యేక తెలంగాణ కల సాకారం చేసిన నాటి ప్రధాని మన్మోహన్ సింగ్, కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీలకు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ వేడుకలలో భాగంగా విధుల్లో ఉత్తమ సేవలు అందించిన పలువురు పోలీసు అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా విశిష్టసేవా పురస్కారాలను ప్రదానం చేశారు. "పుట్టుక నీది, చావు నీది.. బతుకంతా దేశానిది" అన్న ప్రజాకవి కాళోజీ నారాయణరావు మాటలను సీఎం రేవంత్ రెడ్డి స్మరించుకున్నారు. కాళోజీ స్ఫూర్తితోనే తాము అధికారం చేపట్టిన నాటి నుంచి రాష్ట్ర ప్రజల హితం కోసం నిరంతరం శ్రమిస్తున్నామని, తమది ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే ప్రభుత్వం అన్నారు. గత 30 నెలల తమ పాలనలో ప్రజా సంకల్పాన్ని నిజం చేయడంలో విజయవంతం అయినట్లు పేర్కొన్నారు. తెలంగాణ విజన్-2047 లక్ష్యాన్ని సాధించే దిశగా అడుగులు వేస్తున్నామని.. రాబోయే రోజుల్లో రాష్ట్ర రైతులను వ్యవసాయ పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతామని ఈ వేదికగా హామీ ఇచ్చారు. ఎలాంటి న్యాయపరమైన సమస్యలు లేకుండా, అత్యంత పారదర్శకంగా ఇప్పటివరకు 67 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామన్నారు. ఈ సందర్భంగా నిరుద్యోగులకు సీఎం రేవంత్ రెడ్డి శుభవార్త అందించారు. ఈ నెలలోనే టీజీపీఎస్సీ ద్వారా ఇంజినీరింగ్, పీసీబీ, అటవీశాఖ, టౌన్‌ప్లానింగ్, విద్యాశాఖల్లో ఖాళీలకు ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేస్తామని ప్రకటించారు. ఉద్యోగాల నోటిఫికేషన్ల జారీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, విద్యా రంగంలో భాగంగా ఇప్పటికే 1,362 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ క్లాసులు ప్రారంభించామన్నారు. ఈ ఏడాది నుంచి అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉదయం బ్రేక్‌ఫాస్ట్ అందిస్తున్నామని, త్వరలోనే జూనియర్ కాలేజీల విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తామని తెలిపారు. పేదలకు సొంతింటి కలను సాకారం చేయడం తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అద్దె ఇళ్ల బాధలు, కష్టాల నుండి పేదలకు విముక్తి కలిగించేందుకు గత 13 నెలల కాలంలో 1.25 లక్షల ఇందిరమ్మ ఇళ్లను నిర్మించగా, ఇందుకోసం రూ.22 వేల కోట్లు ఖర్చు చేశామని ఆయన తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మరో 3.50 లక్షల ఇళ్లను మంజూరు చేయగా, ఈసారి క్యూఆర్ పరిధిలో లక్ష ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తామని చెప్పారు. కొత్త రేషన్‌కార్డులను కూడా పంపిణీ చేసి ప్రజల సమస్యలకు పరిష్కారం చూపామన్నారు. సంక్షేమం, అభివృద్ధికి ఈ ప్రభుత్వం సమ ప్రాధాన్యం ఇస్తోందని సీఎం వెల్లడించారు. ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. రాచరికాన్ని, పెత్తనాన్ని తెలంగాణ సమాజం సహించదన్న రేవంత్, ప్రభుత్వం అంటే నలుగురి చేతిలో ఉండే పెత్తనం కాదని స్పష్టం చేశారు. తమది ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే ప్రజా ప్రభుత్వమన్న సీఎం, గత 30 నెలల్లో ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడంలో విజయవంతం అయ్యామన్నారు. తెలంగాణ విజన్-2047 లక్ష్యం సాధించే దిశగా వెళు_న్నామని స్పష్టం చేశారు. రైతులను వ్యవసాయ పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. తెలంగాణ ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పేలా ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని సీఎం తెలిపారు. జలయజ్ఞంలో చేపట్టిన ప్రాజెక్టులు పదేళ్లకు పైగా పెండింగ్‌లో ఉన్నాయని, తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు నిర్మాణానికి మళ్లీ కృషి చేస్తున్నామని చెప్పారు. రూ.లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లకే కూలిందని సీఎం ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు మరమ్మతులు చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. ఒకేసారి రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసి రైతులను రుణ విముక్తి చేశామని సీఎం తెలిపారు. తొలి ఏడాదిలోనే రైతుల ఖాతాల్లో రూ.22 వేల కోట్లు జమ చేసినట్లు చెప్పారు. రైతుల పంటలు చివరి గింజ వరకు కొనేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటికే రైతుల ఖాతాల్లో ధాన్యం డబ్బు రూ.11,300 కోట్లు జమ చేశామని తెలిపారు. మహిళలను కోటీశ్వరులుగా చేసేందుకు ప్రణాళికలు వేస్తున్నట్లు రేవంత్? రెడ్డి తెలిపారు. మహిళా సంఘాలకు రూ.60 వేల కోట్ల సున్నా వడ్డీ రుణాలు ఇచ్చామని చెప్పారు. తెలంగాణ మహిళ దేశ పారిశ్రామికరంగంలో కీలకంగా ఎదగాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళలు రూ.10 వేల కోట్లు ఆదా చేసుకున్నారన్న ముఖ్యమంత్రి, 53.90 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని గుర్తుచేశారు. రెండున్నరేళ్లలో ప్రజల ఆశలు, ఆశయాలను నెరవేర్చడంలో విజయం సాధించాం. రాష్ట్రంలో రైతుల్ని పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దే దిశగా అడుగులు వేస్తున్నాం. గత ప్రభుత్వం లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లకే కూలిపోయింది. మరమ్మతులు చేయించే భారం ప్రభుత్వంపై పడింది. ఉద్యోగాల భర్తీ ప్రక్రియను విజయవంతంగా చేపట్టాం. రికార్డు సమయంలో 67,763 పోస్టులను భర్తీ చేశాం. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల ద్వారా విద్యా వ్యవస్థ మరి బలోపేతం కానుంది. పేదలను అద్దె బాధలనుంచి విముక్తి చేయాలని నిర్ణయం తీసుకున్నామని అన్నారు.

## అల్ఫోర్స్‌లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / జూన్ 2 ,(చట్టం బ్యూరో) :** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేర్చినదని , ప్రజలందరికీ వనరులు అందుబాటులో ఉంటున్నాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో అల్ఫోర్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఢ కాలేజెస్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి అమరవీరుల మరియు తెలంగాణ తల్లి చిత్రపటం వద్ద చిత్రపటాలకు పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఎంతోమంది అమరుల త్యాగ ఫలితమేని మరియు పలువురి పోరాటాల ద్వారా తెలంగాణ రాష్ట్రం 2014లో సాధ్యమైనదని మరియు మన దేశంలోని 29 రాష్ట్రంగా పరిగణించడం జరిగిందని వారు





చెప్పారు.
మన రాష్ట్రం మన వనరులతో మన అభివృద్ధిని సాధ్యం చేస్తుందని అభిప్రాయపడ్డారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తెలంగాణ వివక్షకు గురైనప్పటికీ పలు ప్రణాళికల ద్వారా అభివృద్ధి సాధించింది అని చెప్పారు. నేడు తెలంగాణ రాష్ట్రంలో యువతకు ఉపాధి అవకాశాలతో పాటు మరియు ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు అభివృద్ధిని శరవేగంగా సాధిస్తున్నామని వారు అభిప్రాయపడ్డారు
తెలంగాణ రాష్ట్రానికి స్ఫూర్తి అయిన కాళోజి నారాయణరావు గారు, దాశరధి గారు, సురవరం ప్రతాపరెడ్డి గారు, చాకలి ఐలమ్మ గారు, కొమరం భీమ్ గారు తదితరుల నుండి స్ఫూర్తిని తీసుకొని పోరాటపటిమను కొనసాగించి ఎటువంటి జాప్యం లేకుండా దీటుగా సమాధానాలు ఇచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని సాధింపచేసుకున్నామని మరియు కలను సహకారం చేసుకున్నామని హర్షం వ్యక్తం చేశారు.
ప్రత్యేకమైన ప్రణాళికలతో కార్యక్రమాలతో మనం అన్ని రంగాలలో రాణిస్తున్నామని హర్షం వ్యక్తం చేస్తూ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల్లో చైతన్యం తెస్తున్నామని వారు చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ప్రత్యేకంగా ఉద్యమాల సమయంలో అల్ఫోర్స్ విద్యాసంస్థల యొక్క పాత్ర చాలా మరువలేనిదని చెప్పారు.
వేడుకలలో భాగంగా ఉపాధ్యాయులు తెలంగాణ రాష్ట్ర గేయాలను ఆలపించి రాష్ట్రం పట్ల బాధ్యతను మరియు ఆప్యాయతను పెంపొందించారు. వేడుకలలో భాగంగా పలువురు ఉపాధ్యాయులు నృత్యాలు చేసి ఆలోచింప చేశారు.
ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా12వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...

**మహబూబాబాద్ జిల్లా తొర్రూర్,జూన్ 2 (చట్టం న్యూస్) :** మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలం చీకటాయపాలెం గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ ప్రథమ పౌరులు చిదురాల కృష్ణమూర్తి అధ్యక్షతన ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొదటగా జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించి, తెలంగాణ అమరవీరులను స్మరించుకోవడం జరిగింది. అనంతరం గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సిబ్బంది నీ





శాలువాలతో సన్మానించి సేఫ్టీ కిట్స్ లో భాగంగా దుస్తువులు, చెప్పులు, చేతి గ్లౌజులు బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పొడకంటి సరస్వతి శేఖర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి షబ్బీర్ మియా, వార్డు సభ్యులు, గ్రామ పుర ప్రముఖులు, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పుట్టిందే తెలంగాణలో

- అందుకే ఇక్కడి ఎన్నికల్లో పోటీ చేస్తుంది
- ఇంకెంత కాలం ఆంధ్రావాళ్లను తిడతారు
- తెలంగాణ గడ్డపై నుంచే పోరాటం పుణికి పుచ్చకున్నా
- తెలంగాణ అంటే గౌరవంతోనే కొండగట్టుకు కోట్ల విరాళం
- తెలంగాణను వ్యతిరేకించిన వారే ఎమ్మెల్యేలుగా ఉన్నారు
- తెలంగాణకు ద్రోహం జరిగితే గొంతు లేపేది జనసేనే
- తెలంగాణపై తనకున్న ప్రేమ రాజకీయాలకు అతీతం
- ఎవరి తాటాకు చప్పళ్లకు భయపడేది లేదు
- మీడియా సమావేశంలో జనసేనాని పవన్ కళ్యాణ్ స్పష్టీకరణ


**హైదరాబాద్,జూన్2 :** తెలంగాణలో జనసేన పార్టీ ఉంటుందని ఆ పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రకటించారు. తెలంగాణలో పోటీ చేస్తామని ఆయన కుండ బద్దలు కొట్టారు. మంగళవారం జూబ్లీహిల్స్‌లోని జనసేన పార్టీ కార్యాలయంలో పవన్ కళ్యాణ్ మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పవన్ కళ్యాణ్ మాట్లాడారు. దేశంలో అంతర్భాగం తెలంగాణ అని స్పష్టం చేశారు. తెలంగాణను వ్యతిరేకించిన వారే.. పదవుల్లో ఉన్నారని.. ఎమ్మెల్యేలు అయ్యారని పవన్ కళ్యాణ్ వివరించారు. తెలంగాణ అంటే గౌరవం ఉంది కనుకే కొండగట్టు ఆలయానికి కోట్ల రూపాయిలు విరాళంగా ఇచ్చామన్నారు. మీ తాటాకు చప్పుళ్లకు జనసేన పార్టీ భయపడదన్నారు. భయపడేవాడినే అయితే పార్టీ పెడతానా? అని ప్రశ్నించారు. తెలంగాణకు ద్రోహం జరిగితే మొట్టమొదట గొంతులేపేది జనసేన పార్టీనే అని స్పష్టం చేశారు. ఏం చేసినా ఓట్ల కోసం కాదు.. తనకు తెలంగాణపై ప్రేమ, మమకారం ఉన్నాయన్నారు. గుంటూరులో టీఆర్ఎస్ కార్యాలయం పెడితే స్వాగతించామని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోనే కాదు.. ఇక్కడ ఏమైనా చేస్తే తాను సీఎం అయిపోతానా? అని పవన్ కళ్యాణ్ ప్రశ్నించారు. తెలంగాణను తానెప్పుడు అవమానించానని ఆయన స్థానిక నేతలను ప్రశ్నించారు. తన పీక కోసినా కూడా భయపడేది లేదన్నారు. తనకు రెచ్చగొట్టడం ఇష్టం లేదని తెలిపారు. తనను ఎన్ని తిట్టినా పట్టించుకోనన్నారు. తెలంగాణలో ఉపాధి లేకపోతే తాను కారణమా? అని రాజకీయ పార్టీల నాయకులను ఆయన సూటిగా నిలదీశారు. మద్రాస్‌లో ఉన్న చిత్రపరిశ్రమ ఇక్కడికి ఎలా వచ్చిందన్నారు. ఆంధ్రా వాళ్లను తిడుతుంటే వాళ్లు ఇక్కడెలా ఉంటారన్నారు. ఇంకెంతకాలం ఆంధ్రావాళ్లను తిడుతూ కాలక్షేపం చేస్తారంటూ తెలంగాణలోని నాయకులకు ఆయన సూటిగా ప్రశ్నించారు. సడెన్‌గా ఇక్కడికి రావొద్దంటే ఎలా అని ఆయన ప్రశ్నించారు. తెలంగాణలో ఏపీ కాంట్రాక్టర్లు బాగానే ఉన్నారన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై తనకు గౌరవం ఉందన్నారు. తాను చెరువును కబ్జా చేశానని కొందరు అంటున్నారని.. అలా చేస్తే తనను ఇక్కడ ఉండనిస్తారా? అని ఆయన సూటిగా నిలదీశారు. తన ఫామ్‌హౌస్ కబ్జా అని తేలిస్తే.. దానిని రాష్ట్ర ప్రభుత్వానికే రాసిస్తానన్నారు. గద్దర్‌తో తనకు చాలా సాన్నిహిత్యం ఉందని గుర్తు చేసుకున్నారు. రాజకీయాల్లోకి రాకముందే తనకు గద్దర్ తెలుసునన్నారు. గద్దర్ ఒంట్లో బుల్లెట్లు దిగినప్పుడు ఎందుకు మాట్లాడలేదని రాజకీయ పార్టీల నేతలను పవన్ కళ్యాణ్ సూటిగా ప్రశ్నించారు. గద్దర్ తమ పార్టీ కార్యాలయానికి వచ్చేవారని గుర్తు చేశారు. గద్దర్ బతికున్నప్పుడు మీరంతా ఎక్కడున్నారు? అంటూ తనను ప్రశ్నిస్తున్న నేతలకు పవన్ కళ్యాణ్ చురకలంటించారు. తెలంగాణ పోరాట స్ఫూర్తితో ఉత్తేజం పొందామని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. తెలంగాణపై తనకున్న ప్రేమ రాజకీయాలకు అతీతమైనదన్నారు. తెలంగాణపై తనకు కొత్తగా వచ్చిన ప్రేమ కాదని పేర్కొన్నారు. 13వ ఏట అడుగుపెడుతున్న తెలంగాణకు శుభాకాంక్షలు తెలిపారు. లక్ష మందికిపైగా జనసేన నాయకులు, సైనికులు ఉన్న.. తెలంగాణలో కేడర్ తరఫున ప్రజలకు శుభాకాంక్షలు చెప్పారు. తెలంగాణలో జనసేన పార్టీ పుట్టిందని గుర్తు చేశారు. ఇక్కడి నాయకులంతా 2007-08 నుంచి.. అప్పటి యువరాజ్యంలో సభ్యులని వివరించారు. తెలంగాణ నలుమూలలా పెరిగిన వాడిని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. తెలంగాణ బాగుండాలనే ఎప్పుడూ కోరుకున్నానని తెలిపారు. తన సినిమాల్లో తెలంగాణ స్ఫూర్తి కనిపిస్తుందని చెప్పారు. ఆదిలాబాద్ తాండాల్లో గడిపిన వాడిని.. ఆ తాండాల్లో దాహార్తి తీర్చిన వాడినని ఏపీ డిప్యూటీ సీఎం వివరించారు. తెలంగాణ విభజన తీరుకు తాము వ్యతిరేకమన్నారు. పార్లమెంట్ తలుపులు మూసి రాష్ట్ర విభజించిన తీరును ప్రశ్నించామని చెప్పారు. తనకు వారాహి యాత్రకు అనుమతి ఇచ్చింది తెలంగాణ అని వ్యాఖ్యానించారు. వైసీపీ తనను ఆంధ్రప్రదేశ్‌లో అడుగుపెట్టనివ్వనంటే ఈ ప్రాంతం ఆదరించిందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లోనే తాను అధికారం కోరుకోలే దన్నారు. అలాంటిది తెలంగాణలో ఎందుకు కోరుకుంటానని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలు, నాయకులకు ఆంధ్రప్రదేశ్‌పై విద్వేషం లేదన్నారు. విద్వేషం చూపించి ఉంటే ఆ రాష్ట్ర ప్రజలు ఇక్కడ తిరిగేవారు కాదని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో తనకేం పని కొందరు ప్రశ్నిస్తున్నారన్నారు. మీరు ఎవరు తనను బెదిరించడానికి అని ప్రశ్నించారు. తెలంగాణ మీ అయ్య జాగీరా అని వారిని ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ నిలదీశారు. తనపై దాడులు చేస్తామంటున్నారన్నారు. తనకు తెలంగాణలో కంటే ఏపీలోనే బెదిరింపులు అధికంగా ఉన్నాయని చెప్పారు. 2019 తాను ఓడిపోయినప్పుడు.. తెలంగాణ వాసులే.. ఇక్కడ ఆ పరిస్థితి రాదన్నారని ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ గుర్తు చేసుకున్నారు. తెలంగాణలో జనసేన ఎదగాలని ఎంతగానో ఎదురుచూస్తున్నారని తెలిపారు. మీరు ఎన్ని తిట్లు తిట్టినా.. తన గుండెలో తెలంగాణ ఉంటుందని స్పష్టం చేశారు. వైసీపీ గూండాల బెదిరింపుల ముందు ఈ బెదిరింపులు ఓ లెక్కా? అని అన్నారు. ఓ విశ్లేషకుడు ఇక్కడ తన గురించి తప్పుగా మాట్లాడారని తెలిపారు. ఆ విశ్లేషకుడి వల్లే ఈ గొడవ మొదలైందన్నారు. ఆ వ్యాఖ్యలపైనే జనసేన సైనికులు స్పందించారని వివరించారు. కొన్ని చోట్ల కేసులు పెట్టారు.. అందులో తన ప్రమేయం లేదని స్పష్టం చేశారు. పార్టీ స్థాపించి 13 ఏళ్లు గడుస్తున్నా ఇంకా మేం నోరు మూసుకుని కూర్చోవాలా? అంటూ అసహనం వ్యక్తం చేశారు. తెలంగాణలో మార్పు తప్ప మేం అధికారం కోరుకోవడం లేదని పేర్కొన్నారు. దేశంలో చాలా చోట్ల తెలుగువారు ఉన్నారని గుర్తు చేశారు. వాళ్లను అక్కడి నుంచి వెళ్లిపోమనడం కరెక్టేనా? అని ప్రశ్నించారు. ఇదిలావుంటే జనసేన అధినేత,



ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జూబ్లీహిల్స్ నివాసం వద్ద ఉద్రిక్తత నెలకొంది. ఆయన నివాసం వద్దకు భారీగా అభిమానులు, జనసేన కార్యకర్తలు చేరుకున్నారు. పవన్ ఇంటి వరకు వారిని పోలీసులు అనుమతించకపోవడం, అలాగే, జనసేన తలపెట్టిన జన సంకల్ప సభకు అనుమతి నిరాకరించడంపై కార్యకర్తలు ఆందోళనకు దిగారు. పవన్ ఇంటివైపు వెళ్తున్న జనసేన శ్రేణులు, అభిమానులను పోలీసులు అడ్డుకుంటున్నారు. ప్రభుత్వం, పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో పవన్ నివాసం సమీపంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. తెలంగాణ ప్రజలకు ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జనసేన ఊపిరిలూదుకొన్నది తెలంగాణ గడ్డపైనేనని పేర్కొన్నారు. ఈ నేల నుంచే వారసత్వంగా పోరాట పటిమను
పుణికి పుచ్చుకున్నదని చెప్పారు. తెలంగాణ సమున్నతంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. అణగారిన వర్గాల సంక్షేమం, యువత ఆకాంక్షలు, వ్యక్తి స్వేచ్ఛకు విఘాతం కలిగితే గళం వినిపించే తెగువ తెలంగాణలో ఉంది. ఆ లక్షణం జనసేన శ్రేణుల్లోనూ నిండుగా ఉంది. ఘనమైన చారిత్రక, సాంస్కృతిక వారసత్వ సంపద విలసిల్లే తెలంగాణ రాష్ట్రం సమున్నతంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నాను. తెలంగాణ కోసం బలిదానం చేసిన ప్రతి ఒక్కరికీ అంజలి ఘటిస్తున్నానని అన్నారు.

# ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక" పర్యావరణ వారోత్సవాలు ఘనంగా నిర్వహించాలి





- వర్షాకాల సన్నద్ధతకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి
- ఈ నెల 4, 6, 8, 10 వ తేదీల్లో గ్రామ, వార్డు సభలు నిర్వహించాలి
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు
- అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష
- వీసీకి హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / జూన్ 2 ,(చట్టం బ్యూరో) :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పర్యావరణ వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పర్యావరణ వారోత్సవాలు, వర్షాకాలం సన్నద్ధత, గ్రామసభల నిర్వహణ, తదితర అంశాలపై హైదరాబాదు నుంచి సీఎస్ రామకృష్ణారావు రాష్ట్ర డీజీపీ సీ వీ ఆనంద్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి మంగళవారం సమావేశం నిర్వహించగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితెతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పర్యావరణ వారోత్సవాలు విజయవంతంగా నిర్వహించాలన్నారు. అన్ని కార్యక్రమాలను ప్రణాళిక ప్రకారం చేపట్టాలని సూచించారు. ఈ నెల 4, 6, 8, 10 వ తేదీలలో గ్రామ, వార్డు సభలను ఏర్పాటు చేసి వివిధ అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సభలలో ముఖ్యంగా రైతులకు రానున్న వర్షాకాలం, వాతావరణ పరిస్థితులు, పంటల సాగు వంటి అనేక విషయాలను వివరించాలన్నారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై ప్రజల్లో అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. గ్రామ సభలలో మండల స్థాయి అధికారులు మొదలుకొని ప్రజా ప్రతినిధులు ప్రజలు మహిళా సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున భాగస్వామ్యం అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. రానున్న వర్షాకాలం, ఆకస్మిక వరదలు, విపత్కర పరిస్థితులపై అధికారులు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. పోలీసులు, అడ్మినిస్ట్రేటివ్ విభాగాలు పరస్పరం సమన్వయంతో ఉండాలని తెలిపారు. వీసీలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్. ఆర్డీఓ వేములవాడ కే ఎస్ బీ కుమారి, ఎన్ పీ డీ సీ ఎల్ ఎస్ ఈ వేణుమాధవ్, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, సీపీఓ శ్రీనివాసాచారి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా పంచాయతీ అధికారి షరీఫ్నుద్దిన్, ఉద్యానవన శాఖ అధికారి శరత్, జిల్లా వైద్యాధికారి రజిత, ఇరిగేషన్ అధికారులు కిశోర్ కుమార్, సంతు ప్రకాశ్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, లోకేష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక రాష్ట్ర అవతరణ దినోత్సవం..

**పీర్జాదిగూడలో ఘనంగా వేడుకలు**

**జాతీయ జెండా ఆవిష్కరించిన మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి..**





**మేడిపల్లి,02 జూన్ (చట్టం) :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు పీర్జాదిగూడలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో మేడిపల్లి, పీర్జాదిగూడ డివిజన్లలో అమరవీరుల స్తూపం, తెలంగాణ తల్లి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన జక్క వెంకట్ రెడ్డి, తెలంగాణ రాష్ట్రం కోట్లాది ప్రజల ఆకాంక్షల ఫలితమని పేర్కొన్నారు. బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో సాగిన ఉద్యమం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. "తెలంగాణ అనేది కేవలం ఒక రాష్ట్రం కాదు.. అది త్యాగాల ఫలితం, ఆత్మగౌరవానికి ప్రతీక. అమరవీరుల ఆశయాలు, కేసీఆర్ చూపిన మార్గమే తెలంగాణ భవిష్యత్తుకు దిక్సూచి" అని ఆయన అన్నారు.

తెలంగాణ రాష్ట్ర హక్కులు, ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన కేసీఆర్ ఆశయాల సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి, కొల్తూరి మహేష్, మధుసూదన్ రెడ్డి, కౌడే పోచయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు నిర్మల, జావీద్ ఖాన్, యూత్ అధ్యక్షుడు ప్రభు, ఆకుల మధుకర్, శ్యామల శ్రీనివాస్, జిలాని పాషా, కందుకూరి ఆంజనేయులు, బాలరాజు, కోనేటి వెంకట్, మునికుంట్ల కిరణ్ గౌడ్, బుల్లెట్ శంకర్, ప్రవీణ్ రెడ్డి, శ్రీరాములు గౌడ్, అయోధ్య యాదవ్, జోసెఫ్ రెడ్డి, పాశం నరేందర్ రెడ్డి ,అశోక్ రెడ్డి, మల్లం వెంకటేష్ గౌడ్, అమర్ పటేల్, యూబీఏ-7 అధ్యక్షుడు ఆకుల సత్యనారాయణతో పాటు పలువురు నాయకులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బోడుప్పల్లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**అమరవీరులకు నివాళులర్పించిన సింగిరెడ్డి పద్మా రెడ్డి**




**మేడిపల్లి,02 జూన్ (చట్టం) :** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శైలజ ,మాజీ మేయర్లు అమర్ సింగ్, అజయ్ యాదవ్, మాజీ డిప్యూటీ మేయర్లు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, మాజీ కో-ఆప్షన్ సభ్యులు, ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొని తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించి తెలంగాణ తల్లి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి ఆధ్వర్యంలో పలువురు డివిజన్ నాయకులు తెలంగాణ అమరవీరుల త్యాగాలనుస్మరించుకొని తెలంగాణ తల్లి చిత్రపటానికి ఘటించారు. ఈ సందర్భంగా సింగిరెడ్డి పద్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన అమరుల త్యాగాలను ప్రతినిత్యం స్మరించుకుంటూ, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ చీరాల నరసింహ, కాంగ్రెస్ నాయకులు దానగల యాదగిరి,డివిజన్ అధ్యక్షుడు పబ్బు సత్యనారాయణ,శ్రీనివాస్, మాణిక్యం, ప్రభు, మహిళా నాయకులు పూర్ణిమ ,శైలజ పాల్గొన్నారు.

# బోడుప్పల్ సర్కిల్లో సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం..



**మేడిపల్లి, జూన్ 02(చట్టం) :** బోడుప్పల్ సర్కిల్ పీర్జాదిగూడ డివిజన్ లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను భగత్ సింగ్ నగర్ కాలనీలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ పార్టీ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు వి.బి బాలరాజ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రచ్చ కిషన్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం వేలాది మంది విద్యార్థులు, యువకులు, ప్రజలు చేసిన త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పడి 12 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేరేలా పాలకులు పనిచేయాలని కోరారు. అలాగే ప్రజా సమస్యల పరిష్కారం, ఉపాధి అవకాశాల కల్పన, పేదల సంక్షేమం, రైతుల అభివృద్ధికి ప్రభుత్వం మరింత కృషి చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శిలు సిహెచ్ మాధవి నాగరాజు, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షురాలు కే ప్రమీల, బి కే ఎమ్ ఎమ్ మండల కార్యదర్శి కే మహాలక్ష్మి, సిపిఐ పార్టీ కౌన్సిల్ సభ్యులు రమా తార, నర్సమ్మ, సిపిఐ పార్టీ నాయకులు ఇస్తారి, సోమరాజు, జి రాజమ్మ, మణెమ్మ, తదితరులు ఈ కార్యక్రమంలో

## వసూళ్లను వెనక్కి ఇచ్చేస్తున్న టిఎంసి నేతలు

# కట్‌మనీ వ్యవహారంపై విమర్శలు

కోల్‌కతా,జూన్2 :పశ్చిమబెంగాల్‌లో పదిహేనేళ్ల తృణమూల్ కాంగ్రెస్ పాలన ఎన్నో అవినీతి ఆరోపణలను మూటగట్టుకుంది. ముఖ్యంగా సామాన్య ప్రజల నుంచి తృణమూల్ నేతలు, కార్యకర్తలు 'కట్ మనీ' పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఎప్పట్నుంచో ఉన్నాయి. తాజా అసెంబ్లీ ఎన్నికల్లో తృణమూల్ అధికారం కోల్పోయింది. దీంతో తృణమూల్ అగ్ర నేతలపై కూడా ప్రజలు దాడులు చేస్తున్నారు. ఈ దాడుల భయంతో కొందరు తృణమూల్ నేతలు ప్రజాగ్రహాన్ని చల్లబరిచేందుకు కీలక నిర్ణయం తీసుకున్నారు. గతంలో తాము వసూలు చేసిన డబ్బును తిరిగి ఇచ్చెయ్యాలని నిర్ణయించుకున్నారు. బెంగాల్‌లోని కూచ్ బెహార్ జిల్లాలోని మాతాభంగాలోని తృణమూల్ నేతలు గతంలో తాము వసూలు చేసిన డబ్బును ప్రజలకు తిరిగి ఇచ్చేశారు. గ్రామస్తులను ఒక మైదానంలో సమావేశానికి పిలిచి, అక్కడ డబ్బులను పంపిణీ చేశారు. కూచ్ బెహార్ జిల్లాలోని ఓ తృణమూల్ నేత గ్రామస్తుల నుంచి రూ.80 లక్షలు వసూలు చేశాడని, తాజాగా అందులో సగం డబ్బును వెనక్కి తిరిగి ఇచ్చేశాడని స్థానిక బీజేపీ నేత తెలిపారు. చాలా గ్రామాల్లో ఇలా 'కట్ మనీ'ని వెనక్కి ఇచ్చేశారట. ప్రజాగ్రహానికి భయపడి తృణమూల్ నేతలు బయటకు రాలేని చోట్ల.. వారి కుటుంబ సభ్యులు, సన్నిహితులు డబ్బును పంపిణీ చేశారట. ఈ పరిణామం ప్రస్తుతం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

## సెయింట్ జార్జ్ మరియు పారడైజ్ విద్యాసంస్థల్లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**అమరవీరుల త్యాగాలు మరువలేనివి : డా. పి. ఫాతిమా రెడ్డి**



**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / జూన్ 2 ,(చట్టం బ్యూరో ) :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కరీంనగర్‌లోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల(జదీూజు)లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, అనంతరం పారడైజ్ మరియు సెయింట్ జార్జ్ విద్యాసంస్థల చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి గారు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేక మంది అమరవీరులు తమ ప్రాణాలను అర్పించారని, వారి త్యాగాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. అభివృద్ధి చెందుతున్న తెలంగాణను మరింత ప్రగతి పథంలో నడిపించే బాధ్యత యువతపై మరియు మనందరి పై ఉందని, రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్స్, ఇన్‌చార్జ్‌లు, అధ్యాపక బృందం పాల్గొని తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న నాలుగు ట్రాక్టర్లు పట్టివేత



**ఉమ్మడి కరీంనగర్ జిల్లా/ జూన్ 2,( చట్టం బ్యూరో) :** పోలీసులు గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా నగునూర్ గ్రామానికి చెందిన సూర రాజమౌళి మరియు ఒర్సు నర్సయ్య అనువారు తమ ట్రాక్టర్ నందు వాగు నుండి ఇసుకను దొంగలించి తమ ట్రాక్టర్లో కరీంనగర్ వైపుకు తరలిస్తుండగా నగునూర్ గ్రామం వద్ద కరీంనగర్ రూరల్ పోలీసులు పట్టుకున్నారు మరియు సుల్తానాబాద్ మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన నాగపూరి అజయ్ మరియు ఎలవేణి సంపత్ అనువారు మానేరు వాగు నుండి ఇసుకను దొంగలించి అక్రమంగా రవాణా చేస్తుండగా కరీంనగర్ రూరల్ మండలంలోని దుర్శెడ్ వద్ద కరీంనగర్ రూరల్ పోలీసులు పట్టుకున్నారు అట్టి ట్రాక్టర్లను సీజ్ చేసి నిందితులపై కేసు నమోదు చేసి తదుపరి చర్య నిమిత్తం కోర్టుకు పంపించడం జరిగినది మరియు , ఎవరైనా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, సస్పెక్ట్ షీట్లు తెరుస్తామని కరీంనగర్ రూరల్ సీఐ ఏ నిరంజన్ రెడ్డి గారు హెచ్చరించారు.

## టీజీబీసీఎల్ ఎక్సైజ్ ఐఎంఎఫ్ఎల్ డిపోలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...





**హైదరాబాద్,02 జూన్ (చట్టం) :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని టీజీబీసీఎల్ ఎక్సైజ్ ఐఎంఎఫ్ఎల్ డిపోలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. చీఫ్ మేనేజర్ జి.టి. జీవన్ జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సూపర్‌వైజరీ ఆఫీసర్ సతీష్, ఏఎస్ఓలు బాలచందర్ నాయక్, అష్రఫ్ అలీ, సురేందర్ రెడ్డి, సూర్య, నరేందర్ తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఉద్యోగి తమ వంతు బాధ్యతతో కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## అమెరికాలో కాల్పుల కలకలం

**మస్కటీస్‌లో కాల్పులకు ఏడుగురు మృతి**

వాషింగ్టన్,జూన్2(ఆర్ఎన్ఎ):అమెరికాలో వరుస కాల్పుల ఘటనలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. తాజాగా అయోవాలో మస్కటీన్‌లోని పలు ప్రాంతాల్లో కాల్పుల ఘటనలు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనల్లో ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. వారిలో అనుమానిత నిందితుడు కూడా ఉన్నట్లు మస్కటీన్ పోలీసులు తెలిపారు. 210 పార్క్ అవెన్యూలోని ఓ నివాసంలో కాల్పులు జరిగాయని పోలీసులకు సమాచారం అందడంతో పోలీసులు, వైద్యసిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొన్నారు. అక్కడ తుపాకీ గాయాలతో ఉన్న నలుగురిని గుర్తించారు. వారిని ఆస్పత్రికి తరలించేలోపే ప్రాణాలు కోల్పోయారు. మస్కటీన్‌కు చెందిన ర్యాన్ విల్లీస్ (52)ను నిందితుడిగా గుర్తించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొనేలోపే అతడు అక్కడినుంచి పరారయ్యాడు. అతడి కోసం గాలిస్తుండగా.. మరో ప్రాంతంలో విల్లీస్ తుపాకీతో కాల్చుకొని ప్రాణాలు కోల్పోయాడు. ఇక, మస్కటీన్‌లోని ఓ నివాసంలో, గ్రాండ్‌వ్యూ అవెన్యూలోని ఓ వ్యాపార సముదాయంలో తుపాకీ గాయాలతో ఇద్దరు వ్యక్తులు మరణించారు. ఒక కుటుంబంలోని వివాదం వల్ల ఈ కాల్పులు జరిగాయని ప్రాథమిక దర్యాప్తులో తెలిసినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనలపై పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది.

## పవన్ కల్యాణ్ ఖబడ్దార్.. తాట తీస్తా

**ఎమ్మెల్యే మందుల సామేల్**

హైదరాబాద్, జూన్ 2 : తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్యే మందుల సామేల్, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 'కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో ఆంధ్రా నేతల పెత్తనమేంటి? ఇంకా మీరు పెత్తనం చలాయించాలని చూస్తే మేం చేతగాని వాళ్లమా?' అని ఆయన పవన్ కల్యాణ్‌ను ఉద్దేశించి ప్రశ్నించారు. పవన్ కల్యాణ్‌ను 'ఖబడ్దార్.. తాట తీస్తా' అంటూ మండిపడ్డారు. 'దోచుకోని దాచుకున్నది సరిపోలేదా?' అంటూ మండిపడ్డారు. ఈ వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమయ్యాయి.

చట్టం సాహితీ లోకం 95814 19999

## పావన యమునా పుష్కరాలు.



పుణ్యనదులకు పన్నెండేళ్ళకు ఒకసారి జరుగుతాయి, పుష్కరాలు.
గంగ, యమున, గోదావరి, కృష్ణ , కావేరి వంటి పుణ్య నదులు జరుపుకొంటాయి, ఘనమైన రీతిలో వంతుల వారీగా పుష్కరాలు.
తుందిలుడను భక్తుడు తపము చేత నదీ పవిత్రము చేయు పుష్కరునిగ మారె.
గురుడు వేర్వేరు రాశులలో ప్రవేశించినప్పుడు ఆయా నదికి పుష్కరాలు.
పుష్కర సమయాన నదీ స్నానం, చేస్తుంది సకల పాప హరణము.
గురు గ్రహము కర్కాటక రాశి ప్రవేశమున జరుగు యమునకు పుష్కరము.
సూర్యదేవుని పుత్రిక, శనీశ్వర, సమవర్తిల ప్రియ సోదరి యమునా దేవి.
యమునా నదీ స్నానం అకాల మృత్యు హరణం. చేస్తుంది,సకల పాప నాశనం.
యమ బాధల నుంచి ఉపశమనం. శనీశ్వరుని కడగండ్ల నుండి విమోచనం.
యమునా నది తీరాన కృష్ణ భగవానుని లీలలు ఎంతో ఆనందదాయకం.
యమునా నదీ స్పర్శ కూడ శ్రీకృష్ణ భగవానుడి కరుణా కటాక్ష లబ్ధ విభవం.
జన్మస్థానం యమునోత్రి నుంచి కలవు, తీరమంతటా మిక్కిలిగ స్నానపు ఘాట్లు.
గంగ,యమున,సరస్వతి సంగమమైన ప్రయాగలో స్నానం మిక్కిలి శ్రేష్టం.
పుష్కర సమయాన పితృ తర్పణాలు, శక్తి కొలది చేయు దానము పుణ్యప్రదం.
నదీహారతి, దీపాలు వదలడం కూడా ఎంతో శ్రేష్టం. సబ్బు వంటివి కాదు వాంఛనీయం.
స్నాన సమయాన చేయరాదు రసాయనాలతో, సబ్బులు పేస్టులతో నదులను కాలుష్యం.
పుష్కర సమయాన చేయు పూజలు, మంత్ర పఠనం, శ్రవణం, జపతపాలు శ్రేష్ఠము.
నదీస్నాన వేళ పంచె, చీరె వంటి సాంప్రదాయ వస్త్రధారణ మంచిదని హిత భాష్యం.
దంపతులు కొంగుముడితోడ, భక్తి శ్రద్ధలతో చేయు స్నానము హితమని ప్రియ భాష్యం.
పుష్కర సంవత్సరాన తొలి పన్నెండు రోజుల పాటు ఆది పుష్కరాలు.
పుష్కర సంవత్సరాన తుది పన్నెండు రోజుల పాటు అంత్య పుష్కరాలు.
మనసును దివ్య ప్రక్షాళన చేయు పుష్కర స్నానం, ఆధ్యాత్మిక ఉన్నత ప్రయాణం.

రచన: ముక్కా సత్యనారాయణ
పెనుగంచిప్రోలు,
ఎన్టీఆర్ జిల్లా

చట్టం సాహితీ లోకం 95814 19999

## తెలుగులోగిలి -ఈ జాబిలి



తెలుగు లోగిలి ఈ అందాల జాబిలి
తెగువ కలిగిన జీవ గడ్డ ఈ లోగిలి
తల్లి వంటి మమకారం వీరి స్వంతం
తర తమ భేదం తెలియని బంధం

తెలంగాణా హృదయ రాగం
అచ్చ తెనుగుమమకారం
తెలుగు జనుల గుండె చప్పుడు.
నిజాం పాలనకు పాతరపెట్టిన దినం.

తెలుగు తల్లి కాలి అందెల సవ్వడి బతుకమ్మ
కాయ కష్టము జేసీ కల్లా, కపటము లేక
అలసి సొలసిన మనసుకు సేదతీరే తరుణం.
ఆట పాటల తోటి వయసు బేధం వీడి

విభిన్న సంస్కృతీ, సంప్రదాయాల సౌరభం
పోరాటాల పురిటి గడ్డ.వీరుల అడ్డా.
ఎందరో వీరుల త్యాగముల ఫలితం
నేటి మ న తెలంగాణ పర్వదినం

పరాయి పాలన లు విముక్తి దినం.
ఇంటి ముంగట ముత్యాల రంగవల్లులు
తలపించును ఇ ష్ట దేవతా లోగిళ్ళు ఈ నా డు.
అష్ట లక్ష్ముల ఆవాహనకు ఆ నవాళ్లుఈ లోగిళ్ళు

అన్ని రకాల పూ లతో గౌర మ్మల అలంకరణ
కోలాటం, గొబ్బి, పాటలు తప్పెట్లుతా ళా ల తో
తరుణీ మణుల తన్మయత్నం తో ద
సయ్యాట లాడేటి దేవతాగణాలు నడయాడే

శుభ సమయం సరాగాలు సందడి
ప్రగతి బాట పయనించే కిర్తి బావుటా
తెలుగు లోగిలి -అందాల జాబిలి.
నా తెలంగాణ సోదర సోదరీ మణులకు,
నా సహచరసాహితీ మూర్తులకు తెలంగాణా
ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

- డాక్టర్ కవికోకిల కొఠారి వెంకటరత్నం.
జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డీ.
కవి, రచయిత.వి. కోట, చిత్తూరు. జిల్లా.
9000169823.

చట్టం సాహితీ లోకం 95814 19999

## తస్మాత్ జాగ్రత్త

నీళ్ళు నియామకాలు నీధుల కోసం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర పోరాటం
ఉద్యమాలే శరణ్యం లేకుంటే అరణ్యం
అంటూ విద్యార్థులు యువకుల బలిదానాలు
తొలి విడత మలి విడత తెలంగాణ లో
అనేక మంది తెలంగాణ కోసం ఆత్మబలిదానాలు
తెలంగాణ భాష యాస సంస్కృతి సంప్రదాయాలకు అడుగడుగునా
అవమానాలు అవహేళనలు
తెలంగాణ వచ్చుడో
తెలంగాణ కోసం చచ్చుడో అంటూ
అనేక మంది ఉద్యమబాట
తెలంగాణ ఎంతో మంది త్యాగాల ఫలితం
విద్యార్థులు యువకులు ఉద్యోగ ఉపాధ్యాయులు డాక్టర్లు ఇంజనీర్లు
న్యాయవాదులు అన్ని వృత్తుల వారు
సబ్బండ కులాల వారు సకల జనుల సమ్మె
రైలు రోకో బస్సుబంద్
జైలు భరో
వంటావార్పు బతుకమ్మ బోనాలతో నిరసనలు
తెలంగాణ... తెలంగాణ..... ప్రజల నాదం నినాదం
ఎంతో మంది కష్టపడి సాధించుకున్న తెలంగాణ
కొంత మంది స్వార్ధపరుల కుట్ర కుతంత్రాలతో సమైక్యాంధ్ర పాట
విద్యా వైద్యం వ్యవసాయం శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం లో ప్రపంచానికి ఆదర్శంగా నిలిచింది తెలంగాణ
తెలంగాణ అనే పదం చరిత్రలోనే లేదని అంటాడు ఒకడు
తెలంగాణ నవ నిర్మాణ సంకల్ప సభ అంటాడు ఇంకొకడు
సమైక్యాంధ్ర నే మంచిది అంటాడు మరొకడు
తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 13 సంవత్సరాల పూర్తి
బ్యానర్లు ఫ్లెక్సీలు సభలు సమావేశాలు
జాతీయ పతాకావిష్కరణ తో
తెలంగాణ సంబరాల స్ఫూర్తి
దోచుకొని దాచుకున్న సంపద
మరవలేక
సమైక్యాంధ్ర ముసుగుతో తెలంగాణ భూకబ్జాలకు బరితెగింపు
డబ్బు హోదా పలుకు బడి తో తెలంగాణ రాష్ట్రానికి తెస్తున్నారు ముప్పు
మూడు తరాల దోపిడీ దౌర్జన్యాలు దాడులకు
ఎదురొడ్డి నిలిచిన దైర్య తెలంగాణ
తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఎంతో మంది
ఉద్యమ స్ఫూర్తి పోరాట పటిమల ఫలితం
వచ్చిన తెలంగాణను కాపాడుకోవడమే ముఖ్యం
ఎత్తులకు పై ఎత్తులతో వారి పన్నాగాలను
కూకటి వేళ్లతో పెకలించడమే లౌక్యం
తెలంగాణ రాష్ట్రం లో సమైక్యాంధ్రులది
ఉండకూడదు జోక్యం
తెలంగాణ ఉద్యమ కారులను గుర్తించడమే
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కావాలి లక్ష్యం
తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం పై చూడకూడదు నిర్లక్ష్యం
తెలంగాణ ను బంగారు తెలంగాణ
దేశం లోని అన్ని రాష్ట్రాలకు స్ఫూర్తి
ప్రదాతగా నిలపడమే అందరి ముందు ఉన్న మార్గం

డాక్టర్. ఎస్. విజయ భాస్కర్.,
రాష్ట్ర అధ్యక్షులు,
తెలంగాణ మహాజన రచయితల సమాఖ్య
సైదాబాద్, హైదరాబాద్.



చట్టం సాహితీ లోకం 95814 19999

## రేపటిని నేటికి లాగే సాధనం..



(The only Gravity that pulls Tomorrow
In to Today is our Thoughts)

రేపటిని నేటికి పరిచయం చేసే రోజు
నీ ఆలోచనలే..రేపటిని నేటికి
తీసుకు వచ్చే..మహత్తు నీ
యోచనలగే ఉంది.

గతించిన నిన్నటిని
జ్ఞప్తికి తెచ్చే సాధనాలు అనేకం.
మొన్నటిని గుర్తు చేసే
విషయాలు అనేకం.

కానీ..రాబోయే రేపటిని
నేటికి లాగే శక్తి..ఒక్క ఆలోచనలకే
సాధ్యం.. ఆలోచనాలోచనాలతో
పరికిస్తే..రేపు అవగతం అవుతుంది నేడే.

నేటికి కొనసాగింపే..రేపు.
ఈ నాడు పూర్తి కాని కార్యాలయాల
కొనసాగింపే..రేపు..


నేటికి కొనసాగింపు..ఎల్లుండుకు బీజం.
నేటిని చులకన చేస్తే..
రేపటి రోజు..దుర్లభం.
రేపటికి గట్టి పునాది
ఈ నాడే..! ఈ రోజే..!!

రేపటిని బలంగా లాగి
ఈ రోజుకు తెచ్చే సాధనం..
మన ఆలోచనా తరంగాలే..!
బలమైన యోచనలే..!!

విజయకుమార్ గడియా
బెంగుళూరు.

చట్టం సాహితీ లోకం 95814 19999

## మురిపాల మాలిక



కొమ్మను పూయిస్తా ---
కుసుమాల కిరీటాలు తొడిగిస్తా,
వసంతపు వేళల్లో
వన్నెల వేడుకలు జరిపిస్తా॥

రెమ్మలు తొడిగిస్తా ---
పచ్చదనపు పట్టుచీరలు కప్పిస్తా,
గాలుల గుసగుసల్లో
గలగల గానాలు వినిపిస్తా॥

బొమ్మను చూపిస్తా ---
అందాల అద్దంలో నిలబెడతా,
చూసే ప్రతి కన్నునూ
చిరునవ్వుల చినుకులు చిందిస్తా॥

గుమ్మను వర్ణిస్తా ---
గులాబీలు గుర్తుకుతెస్తా,
గుబులును పుట్టిస్తా
గుండెలను పులకరింపజేస్తా॥

రమ్మని పిలుస్తా ---
రాగాల పల్లకిలోకి ఆహ్వానిస్తా,
మనసుల మల్లెలతో
మమతల హారాలు అల్లిస్తా॥


ఇమ్మని కోరుతా ---
ప్రేమను పరిమళాలను పంచమని అడుగుతా,
మానవతా మందిరంలో
మధుర బంధాలు నింపమంటా॥

చెమ్మచెక్కా ఆడిస్తా ---
చెలిమెల సందడులు పెంచుతా,
నవ్వుల నందనవనంలో
నిత్య వసంతాలు విరిబూయిస్తా॥

చిమ్మచీకట్లు తొలగిస్తా ---
చిరుదివ్వెలు వెలిగిస్తా,
ఆశల వెలుగులతో
ఆనందమార్గాలు చూపిస్తా॥

కమ్మని కవితలు కూరుస్తా ---
కావ్యసుమాలు పూయిస్తా,
మధుర భావసుధలతో
మనసులను మురిపిస్తా॥

గుండ్లపల్లి రాజేంద్రప్రసాద్,
భాగ్యనగరం.



చట్టం సాహితీ లోకం 95814 19999

## తెలంగాణ యాదిలో

తెలగాణతల్లి యశము
తెలుగువెలుగు పరిమళము
కలకాలము నిలవాలి
త్యాగముల తెలగాణము

ప్రగతిపథము ప్రగతి రథము
తెలంగాణ అవతరణము
సుభిక్షముగ వర్ధిల్లగ
దీవించెను భూలోకము

జలకళ సిరులొలుకగా
నవకళ వికసించగా
మహోజ్జ్వల పోరాటము
భరతావని చూడగా

మహోన్నత రసకావ్యము
మధురసృజన వాఙ్మయము
యాదగిరి భద్రగిరుల
సుదక్షిణ కాశ్మీరము

యాసబాస మాకొలువులు
తెలగాణములోని నదులు
ప్రజాస్వామ్య పద్ధతిలో
ప్రతి హృదయంలో జిలుగులు

పేరిణి నృత్యపు తీరులు
దుఃఖాగ్నులు పొలికేకలు
సంబరాల సందడిలో
తెలగాణ ఒడిని సౌరులు

రక్తాక్షరముల పరీక్ష
ఆత్మ గౌరవంపు దీక్ష
ఆవేదన ప్రతిధ్వనికి
ఫలించె నాటి తితీక్ష

స్వాభిమాన కేతనము
మనోధైర్య సాధనము
రైతన్న లుద్యోగులు
అమరవీరుల త్యాగము

ఛాత్రుల చైతన్య జ్వాల
కాకతీయ కీర్తి హేల
సంకల్పానికి ప్రతీక
స్వర్ణ తెలంగాణ నేల

విశ్వాసమునకు పతాక
ఎల్లవర్ణముల గొంతుక
ఆశయాల ఆచరణకు
హృదయ స్పందనల వేదిక

రచన::శంకర్ జీ డబ్బికార్
ఊరు::ఇబ్రాహీంపట్నం రంగారెడ్డి
చరవాణి::9160297956



చట్టం సాహితీ లోకం 95814 19999

## ఆవగింజంత ఆశ...!

జీవితానికి...ఆశ ప్రాణం
ఎండలో చల్లని నీడలా...
చీకటిలో వెలిగే చిరుదీపంలా...
అలసిన మనసుకు అమృతధారలా...

నిరాశల నింగిలో మెరిసే ధ్రువతారలా...
ఓటముల ఒడ్డున ఒదిగే ఓదార్పులా...
తుఫాన్ల మధ్య నిలిచే ధైర్యదీపంలా...

ముళ్లబాటలో విరిసిన మందారంలా...
ఎడారిలో పొంగిన చెలిమి సెలయేరులా...
చెదిరిన కలలకు చిగురించే కొత్త రెక్కలా...

పడిపోయిన అడుగులకు
పునర్జన్మ నిచ్చేది...ఆశ...

చెమ్మగిల్లిన కనులకు
వెలుగుదారి చూపేది...ఆశ...
చీకటి గర్భంలో ఉదయాన్ని
మోసు కొచ్చేది ఆశ..॥

గెలుపు శిఖరాలు
అధిరోహించిన వారైనా...
ఘోర పరాజయాల
గాయాలు మోసిన వారైనా...
వారి హృదయాల్లో నిత్యం
జ్వలించేది ఆశాదీపమే..॥

విత్తనం భూమిని
చీల్చుకొని మొలకెత్తేది...ఆశతో...
పక్షి రెక్కలను విప్పి
ఆకాశాన్ని తాకేది...ఆశతో...
నది వంకరలు తిరుగుతూ
సముద్రాన్ని చేరేది...ఆశతో..॥

ఆశ ఉన్న చోట...
అడుగులకు అలసట ఉండదు...
ఆశ ఉన్న చోట...
కన్నీటికి శాశ్వత నివాసం ఉండదు...
ఆశ ఉన్న చోట...
ఓటమికి చివరి మాట ఉండదు..॥

అందుకే...ఆశ అంటే
కాదు కేవలం ఒక భావన...
అది మనిషిని
నిలబెట్టే మహోన్నత సాధన...
ఆశ అంటే కాదు
మనసులో మెరిసే ఒక కల...
అది జీవిత రథాన్ని
నడిపించే విజయ బలం..॥

ఆశను హృదయంలో
నాటుకున్నవాడికి
ప్రతి ఆటంకం ఒక కొత్త పాఠం...
ప్రతి ఉదయం ఒక కొత్త ఆరంభం...
ప్రతి అడుగు ఒక కొత్త అవకాశం..॥

అందుకే...ఆశను
కోల్పోకు మిత్రమా...



అది ఆత్మకు ఆధారం...
అది జీవితానికి జ్యోతి...
అది విజయానికి తొలి సోపానం..॥

రచన:
కవిరత్న
సాహిత్య ధీర
సహస్ర కవి భూషణ్
గోవా కడలి కవిరత్న
పోలయ్య కూకట్లపల్లి
అత్తాపూర్ హైదరాబాద్
చరవాణి...9110784502

చట్టం సాహితీ లోకం 95814 19999



## దివాలా

వాడు ఈగలు జోపుతున్నాడు వాడు దివాలా తీశాడు వాడు ఐపి పెట్టాడు వాడికి తిండికి టికానా లేదు సమాజం లో చాలా మంది పరిస్తితి దుర్భరం ఏదీ కొనేటట్టు లేదు తినేటట్టు లేదు ప్రజలు పీనాసులుగా మారక తప్పదు
యుద్ధాలు ఆందోళనలతో ప్రపంచం మండిపోతోంది ధరలకు రెక్కలు వస్తున్నాయి
నాయకులు ఒకరిపై ఒకరు దుమ్మెత్తుకపోసుంటున్నారు సంపాదన కోసం ప్రజలు వలసలు పోతున్నారు దోపిడీ దళారీతనం పెరిగి పెత్తందారీ వ్యవస్త పెరిగిపోతుంది స్వేచ్ఛ సమానత్వం కనుమరుగైపోయింది నీటికి కూటికి కాటికి కట కట గూడు లేక గుడరాల్లో తలదాచుకుంటున్నారు రూపాయి విలువ దిగజారిపోతోంది ఇంతకీ మనిషి మనుగడ ఎక్కడికి పోతుంది సమాజ పోకడలు చూస్తే భయమేస్తుంది ప్రపంచ దేశాలు ఆలోచించాలి సామాన్యునివైపు కాస్త కనికరం చూపాలి ...

డి చాంద్ బాషా రచయిత

# చట్టం సాహితీ లోకం

95814 19999

## జై తెలంగాణ




జై తెలంగాణ అనగానే
తరతరాల తపన గుర్తుకు వస్తుంది,
అణచివేతల చీకట్లను చీల్చిన
ఆత్మగౌరవ జ్యోతి గుర్తుకు వస్తుంది.

ఎందుకు వచ్చింది తెలంగాణ?
నీటి చుక్క కోసం కాదు,
నిధుల వాటా కోసం మాత్రమే కాదు,
నియామకాల హక్కు కోసం మాత్రమే కాదు,
అస్తిత్వాన్ని నిలబెట్టుకునే ఆత్మాభిమాన స్వరం
కోసం వచ్చింది.

ఎప్పుడు అవతరించింది తెలంగాణ?
వేలాది గుండెల ఆకాంక్షగా మొలకెత్తి,
లక్షల అడుగుల ఉద్యమంగా ఎదిగి,
అమరవీరుల రక్తపు సంతకంతో
2014 జూన్ 2న చరిత్ర పుటలపై వెలిగింది.

ఈ నేలపై వీచే ప్రతి గాలి వెనుక
ఒక త్యాగగాథ ఉంది,
ఈ పల్లెల్లో వినిపించే ప్రతి విజయగీతం వెనుక
ఒక అమరవీరుని స్వప్నం ఉంది.

తెలంగాణ కోసం ప్రాణాలను అర్పించిన
అమరులారా!

మీ త్యాగం మా తలపాగా,
మీ పోరాటం మా ప్రేరణ,
మీ ఆశయం మా బాధ్యత.

జోహార్లు అమరవీరులారా!
మీరు వెలిగించిన జ్యోతి
తెలంగాణ గుండెల్లో శాశ్వతంగా వెలుగుతూనే
ఉంటుంది.

త్యాగాల తేజస్సుతో పుట్టిన తెలంగాణ,
అమరవీరుల ఆశయాలతో ఎదిగిన తెలంగాణ,
తెలుగు తల్లి ముద్దుబిడ్డగా
యుగయుగాలూ వెలుగొందాలి తెలంగాణ!

రామడుగు వేణుగోపాల్
దోహా , ఖతార్ (మంథని)



# చట్టం చిత్రం

# రాజకీయాల్లోకి ధనుష్..!?




తమిళనాడులో సినిమా రంగానికి, రాజకీయాలకు దశాబ్దాల కాలంగా విడదీయరాని బంధం ఉంది. ఎంజీఆర్, జయలలిత, విజయ్‌కాంత్ నుంచి నిన్నటి దళపతి విజయ్ వరకు ఎంతోమంది సినీ తారలు ప్రజా క్షేత్రంలోకి వచ్చి నాయకులుగా రాణించారు. ఈ నేపథ్యంలో కోలీవుడ్ స్టార్ హీరో, జాతీయ అవార్డు గ్రహీత ధనుష్ కూడా భవిష్యత్తులో రాజకీయాల్లోకి వచ్చే అవకాశం ఉందా అనే చర్చ మళ్లీ తెరపైకి వచ్చింది. ఇటీవల విజయ్ 'తమిళగ వెట్రి కజగం' పార్టీని స్థాపించి 2026 అసెంబ్లీ ఎన్నికల్లో సంచలన విజయం సాధించిన ఈ తరుణంలో, ధనుష్ పొలిటికల్ ఎంట్రీపై ఆయన తండ్రి, ప్రముఖ సీనియర్ దర్శకుడు కస్తూరి రాజా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. చెన్నైలో జరిగిన ఒక సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న కస్తూరి రాజాకు, ధనుష్ రాజకీయ ప్రవేశంపై ఎదురైన ప్రశ్నకు ఆయన ఎంతో వ్యూహాత్మకంగా సమాధానమిచ్చారు. ఒకప్పుడు తమిళనాడు రాజకీయ దిగ్గజం కరుణానిధి జీవించిన గోపాలపురం, నేటి ముఖ్యమంత్రికి సంబంధించిన పోయస్ గార్డెన్ ప్రాంతాల ప్రాముఖ్యతను ప్రస్తావిస్తూ.. ప్రజాస్వామ్యంలో రాజకీయాల్లోకి ఎవరైనా రావచ్చునని, అది వారి వ్యక్తిగత ఇష్టమని పేర్కొన్నారు. తనకు వయసు అయిపోయింది కాబట్టి తాను రానని, కానీ భవిష్యత్తులో తన కొడుకులు ధనుష్, సెల్వరాఘవన్ లేదా తన మనవళ్లు కూడా రాజకీయాల్లోకి అడుగుపెట్టవచ్చని స్పష్టం చేస్తూ ఊహాగానాలకు మరింత బలాన్ని చేకూర్చారు. ఈ సందర్భంగా కస్తూరి రాజా తన పాత రోజులను గుర్తుచేసుకుంటూ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు.ఒకప్పుడు తేని జిల్లా నుంచి బతుకుదెరువు కోసం చెన్నై వచ్చేటప్పుడు తన చేతిలో కనీసం రూ. 50 కూడా లేవని, 19 ఏళ్ల వయసులోనే వివాహం జరగ్గా భార్య విజయలక్ష్మి ఇచ్చిన ప్రోత్సాహంతోనే దర్శకుడిగా నిలదొక్కుకున్నానని చెప్పారు. తమ కుటుంబ ఆర్థిక పరిస్థితిని పూర్తిగా మార్చిన చిత్రం ధనుష్ మొదటి సినిమా 'తుళ్లువదో ఇళమై' అని పేర్కొన్నారు. కెమికల్ ఇంజినీరింగ్‌లో గోల్డ్ మెడల్ సాధించిన తన పెద్ద కొడుకు సెల్వరాఘవన్ 'కాదల్ కొండేన్' చిత్రంతో అద్భుతమైన దర్శకుడిగా మారాడని, అలాగే తన ఇద్దరు కుమార్తెలు కార్తీక, విమల గీత ప్రస్తుతం చెన్నైలో ప్రముఖ డాక్టర్లుగా సమాజానికి సేవలు అందిస్తున్నారని ఆయన గర్వంగా వెల్లడించారు. ఇక ధనుష్ విషయానికి వస్తే.. కేవలం నటుడిగానే కాకుండా దర్శకుడిగా, గాయకుడిగా, నిర్మాతగా తిరుగులేని క్రేజ్ సొంతం చేసుకున్న ఆయన, చాలా కాలంగా తన అధికారిక అభిమాన సంఘాల ద్వారా తమిళనాడు వ్యాప్తంగా విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా పేద విద్యార్థులకు విద్యా దానం, వరదల సమయంలో సహాయక చర్యలు, తన పుట్టినరోజు సందర్భాల్లో నిరుపేదలకు నిత్యావసర వస్తువుల పంపిణీ లాంటి సామాజిక కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో చేస్తున్నారు. ఈ గ్రౌండ్ వర్క్ అంతా భవిష్యత్తు పొలిటికల్ ఎంట్రీ కోసమేననే విశ్లేషణలు రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ధనుష్ కోలీవుడ్‌లోనే మోస్ట్ డిమాండ్ ఉన్న టాప్ స్టార్స్‌లో ఒకరిగా కొనసాగుతున్నారు. ఇటీవల 'సార్', 'రాయన్' వంటి చిత్రాలతో బాక్సాఫీస్ వద్ద తన మార్కెట్ స్టామినాను నిరూపించుకున్న ఆయన, ఇటీవలి కాలంలో 'కుబేర' సినిమాతో పాటు 'ఇడ్లీ కడై', 'కర' సినిమాలు చేశారు. ఇప్పుడు తన ప్రాజెక్ట్‌తో ఎంతో బిజీగా ఉన్నారు. ఇటు సినిమాలతో బాక్సాఫీస్ సామ్రాజ్యాన్ని ఏలుతూనే, అటు సామాజిక సేవా కార్యక్రమాలతో ప్రజలకు దగ్గరవుతున్న ధనుష్, భవిష్యత్తులో నిజంగానే పొలిటికల్ ఎంట్రీ ఇచ్చి తండ్రి మాటలను నిజం చేస్తారేమో చూడాలి.

# దీపికాకు జాన్వీ స్ట్రాంగ్ కౌంటర్?



సినిమా పరిశ్రమలో ప్రస్తుతం అత్యంత చర్చనీయమైన అంశాల్లో వర్క్ కల్చర్ ఒకటి. ముఖ్యంగా బాలీవుడ్, టాలీవుడ్ ఇండస్ట్రీల్లో పని గంటలు, షూటింగ్ విధానం, ఆర్టిస్టులపై ఉండే ఒత్తిడి వంటి అంశాలపై తరుచు చర్చ జరుగుతునే ఉంటుంది. అయితే, ఈ చర్చకు కేంద్రబిందువుగా నిలిచింది బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె. స్పిరిట్, కల్కి 2 వంటి భారీ ప్రాజెక్ట్‌ల నుంచి ఆమె తప్పుకున్నారనే వార్తలు వచ్చిన తర్వాత.. పని గంటల వివాదం ఇండస్ట్రీ మొత్తం చర్చనీయంగా మారుతుంది. దీపికా పదుకొణె రోజుకు పరిమిత గంటలే పని చేయాలనే నిబంధన పెట్టారని, షూటింగ్ షెడ్యూల్స్ విషయంలో కొన్ని అభిప్రాయ భేదాలు తలెత్తాయని అప్పట్లో ప్రచారం జరిగింది. ఆ తర్వాత సోషల్ మీడియాలో టాలీవుడ్ వర్క్ కల్చర్‌పై రకరకాల కథనాలు వెలువడ్డాయి. ముఖ్యంగా టాలీవుడ్ లో రోజుకు 12 నుంచి 14 గంటల పాటు షూటింగ్‌లు జరుగుతాయని, ఆర్టిస్టులపై భారీ ఒత్తిడి ఉంటుందని కొందరు వ్యాఖ్యానించారు. అయితే, ఈ వివాదంపై తాజాగా బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ చేసిన వ్యాఖ్యలు కొత్త మలుపు తిప్పాయి.'దేవర' సినిమాతో టాలీవుడ్‌లో అడుగుపెట్టిన జాన్వీ కపూర్, ప్రస్తుతం రామ్ చరణ్ సరసన 'పెద్ది' సినిమాలో నటిస్తోంది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఆమె టాలీవుడ్‌లో తనకు ఎదురైన అనుభవాలను పంచుకుంది. తెలుగు సినిమా సెట్స్‌లో సమయపాలనకు చాలా ప్రాధాన్యత ఇస్తారని, పనిగంటలను చాలా క్రమబద్ధంగా ప్లాన్ చేస్తారని ఆమె వెల్లడించింది. నటీనటులతో పాటు టెక్నీషియన్ల సంక్షేమాన్ని కూడా ఇక్కడ ఎంతో గౌరవిస్తారని పేర్కొంది. జాన్వీ మాటల్లో చెప్పాలంటే.. టాలీవుడ్‌లో లంచ్ బ్రేక్ అనేది కేవలం పేరుకే ఉండదట. ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా భోజనం చేసి, కాసేపు విశ్రాంతి తీసుకునేలా ప్రత్యేక సమయం కేటాయిస్తారట. ఆ తర్వాత మళ్లీ షూటింగ్‌లో పాల్గొనడం వల్ల పనితీరు మరింత మెరుగ్గా ఉంటుందని ఆమె అభిప్రాయపడింది. అంతేకాకుండా దేవర, పెద్ది సినిమాల షూటింగ్ సమయంలో తాను రోజుకు 9 గంటలకు మించి ఎప్పుడూ పని చేయలేదని స్పష్టం చేసింది.






# పెద్ది కౌంట్ డౌన్ స్టార్ట్..

ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో మోస్ట్ అవైటెడ్ మూవీ 'పెద్ది' ప్రీ-రిలీజ్ ఈవెంట్ నిన్న రాత్రి ఒక రేంజ్‌లో జరిగింది. సినిమా రిలీజ్‌కు కేవలం 48 గంటల ముందే ఫ్యాన్స్ సందడితో ఆ ప్రాంతమంతా హోరెత్తిపోయింది. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, జాన్వీ కపూర్, ఏఆర్ రెహమాన్ ఒకే వేదికపై మెరవడంతో సోషల్ మీడియాలో ఈ సినిమా టాప్ ట్రెండింగ్‌లోకి వచ్చేసింది. ఫ్యాన్స్ తాకిడి ఏ స్థాయిలో ఉందంటే.. సెక్యూరిటీని కంట్రోల్ చేయడం పోలీసులకు తలకు మించిన భారమైంది. తమ ఫేవరెట్ స్టార్స్‌ను చూసేందుకు వేరే రాష్ట్రాల నుంచి కూడా అభిమానులు తరలివచ్చారు. ఈ జోష్ చూస్తుంటే జూన్ 4న థియేటర్లలో రికార్డు స్థాయి ఓపెనింగ్స్ ఖాయమనిపిస్తోంది. అన్ని ఏరియాల్లోనూ సినిమాకు భారీ ఆక్యుపెన్సీ ఉంటుందని ట్రేడ్ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈవెంట్‌లో రామ్ చరణ్ చాలా కాన్ఫిడెంట్‌గా కనిపించారు. టెక్నికల్ టీమ్ పనితీరును మెచ్చుకుంటూనే, తన క్యారెక్టర్ మరియు కథలోని ఎమోషన్ గురించి గొప్పగా చెప్పారు. ఈ సినిమా ప్రేక్షకులకు ఒక 'సినిమాటిక్ ఫీస్ట్'లా ఉంటుందని ఆయన ఇచ్చిన హామీ ఫ్యాన్స్‌లో అంచనాలను అమాంతం పెంచేసింది. సినిమాకు గ్లోబల్ మ్యూజికల్ టచ్ ఇచ్చినందుకు ఏఆర్ రెహమాన్‌కు చరణ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తన గ్రేస్‌ఫుల్ లుక్స్‌తో జాన్వీ కపూర్ అందరి మనసు గెలుచుకుంది. స్టేజ్‌పై ఆమె చేసిన డ్యాన్స్ వీడియోలు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్‌లో క్షణాల్లో వైరల్ అయ్యాయి. ఇక ఏఆర్ రెహమాన్ తన లైవ్ పర్ఫార్మెన్స్‌తో ఆడియన్స్‌ను మంత్రముగ్ధులను చేశారు. ఈ సినిమాకు రెహమాన్ మ్యూజిక్ మెయిన్ హైలైట్‌గా నిలవడమే కాకుండా, ప్రేక్షకులను థియేటర్లకు రప్పించడంలో కీలక పాత్ర పోషించనుంది.

# కొత్త మలుపు టీజర్ రిలీజ్



ప్రముఖ గాయని సునీత తనయుడు ఆకాష్ హీరోగా నటించిన తాజా చిత్రం 'కొత్త మలుపు'. జూన్ 12న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. భైరవి ఆర్థ్యా కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి శివ వరప్రసాద్ కేశనకుర్తి దర్శకత్వం వహించగా, తాటి బాలకృష్ణ నిర్మిస్తున్నారు. తథాస్తు క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మించిన ఈ మూవీని మైత్రి మూవీ డిస్ట్రిబ్యూటర్స్ విడుదల చేయనుంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్‌లో చిత్ర టీజర్ లాంచ్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సీనియర్ నటుడు భానుచందర్, ప్రముఖ గాయని సునీత, నిర్మాత సీ కళ్యాణ్, నటుడు రఘుబాబు తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. గ్రామీణ నేపథ్యంలోని రొమాంటిక్ ప్రేమకథగా తెరకెక్కిన ఈ చిత్రంలో ప్రేమ, సస్పెన్స్, వినోదం సమపాళ్లలో ఉంటాయని చిత్ర యూనిట్ తెలిపింది. ఆకాష్, భైరవి బావ--మరదళ్ల పాత్రల్లో కనిపించనున్నారు. రఘుబాబు, పృథ్వీ, ప్రభావతి తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. యశ్వంత్ సంగీతం అందించారు. దర్శకుడు శివ వరప్రసాద్ కేశనకుర్తి మాట్లాడుతూ, "రొమాంటిక్ లవ్ సస్పెన్స్ జానర్‌లో ఈ సినిమాను రూపొందించాం. ఆకాష్--భైరవి జోడీ చాలా బాగా కుదిరింది. కోనసీమ అందాలను తెరపై ఆవిష్కరిస్తూ, మంచి కామెడీతో కూడిన కథను ప్రేక్షకులకు అందిస్తున్నాం. జూన్ 12న సినిమా విడుదల కానుంది" అన్నారు. "ఆకాష్ ఎంతో కష్టపడే వ్యక్తి. మంచి స్థాయికి చేరుకోవాలని కోరుకుంటున్నాను. ఇది అతనికి రెండో సినిమా. దర్శకుడు శివ ప్రేక్షకులకు వినోదాన్ని పంచే కథను తీసుకొచ్చారు. మైత్రి సంస్థ ఈ చిత్రానికి అండగా నిలవడం గర్వకారణం" అని సునీత అన్నారు.

సీనియర్ నటుడు భానుచందర్ మాట్లాడుతూ, "టీజర్ చాలా బాగుంది. హీరో, హీరోయిన్ ఇద్దరూ ఆకట్టుకున్నారు. ఈ చిన్న సినిమాను ప్రేక్షకులు పెద్ద విజయంగా నిలబెట్టాలి" అన్నారు. నిర్మాత తాటి బాలకృష్ణ మాట్లాడుతూ, "ఇది నాకు తొలి సినిమా. మా దర్శకుడికి తొలి చిత్రం. హీరోయిన్ కు తొలి సినిమా. హీరో ఆకాష్‌కు రెండో సినిమా. పూర్తిగా గ్రామీణ నేపథ్యంలో రూపొందిన ఈ చిత్రం ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందిస్తుంది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి" అని తెలిపారు. హీరో ఆకాష్ మాట్లాడుతూ, "ఈ చిత్రానికి మంచి కథ అందించిన దర్శకుడికి కృతజ్ఞతలు. మైత్రి మూవీస్ వంటి సంస్థ మద్దతు ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉంది. మా అమ్మ సునీతతో పాటు చిత్ర యూనిట్ అందరికీ ధన్యవాదాలు" అన్నారు. హీరోయిన్ భైరవి ఆర్థ్యా మాట్లాడుతూ, "నా కెరీర్‌లో 'కొత్త మలుపు' చాలా ప్రత్యేకమైన చిత్రం. ప్రేమ, సస్పెన్స్, హాస్యం కలగలిపిన ఈ కథ ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందిస్తుంది. ఆకాష్‌తో నా జోడీ, బావ--మరదళ్ల పాత్రలు ప్రేక్షకులను తప్పకుండా అలరిస్తాయి" అని చెప్పారు.






# జూన్ 6 నుంచే నాన్‌స్టాప్ క్రికెట్ ధమాకా..



క్రికెట్ ప్రేమికులను రెండు నెలల పాటు ఉర్రూతలూగించిన ఐపీఎల్ 2026 సీజన్ ముగిసింది. ఫైనల్ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్‌ను ఓడించి రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (=జడీ) వరుసగా రెండోసారి ట్రోఫీని కైవసం చేసుకుంది. ఈ లీగ్‌లో కింగ్ విరాట్ కోహ్లీ అజేయంగా 75 పరుగులు చేసి ఆర్‌సీబీని గెలిపించి తన సత్తా చాటాడు. అయితే ఐపీఎల్ వినోదం ముగియడంతో ఇక ఫ్యాన్స్ అందరి కళ్ళు అంతర్జాతీయ క్రికెట్‌పై పడ్డాయి. గత మార్చి నెలలో టీ20 వరల్డ్ కప్ గెలిచిన తర్వాత టీమ్ ఇండియా ఆటగాళ్లు ఐపీఎల్‌లో బిజీగా ఉండటం వల్ల ఎలాంటి అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడలేదు. కానీ ఇప్పుడు ఐపీఎల్ ముగియడంతో వారం తిరక్కుండానే జూన్ 6 నుంచి భారత జట్టు మళ్లీ రంగంలోకి దిగుతోంది. ఐపీఎల్ ముగిసిన వెంటనే ఏమాత్రం గ్యాప్ లేకుండా శుభ్‌మన్ గిల్ వంటి స్టార్ ప్లేయర్లతో కూడిన టీమిండియా జూన్ 6 నుంచి మైదానంలోకి అడుగుపెట్టబోతోంది. దీనికి న్యూ చండీగఢ్ వేదిక కానుంది. జూన్ 6 నుంచి జూన్ 10 వరకు భారత్, అఫ్గానిస్తాన్ జట్ల మధ్య ఒకే ఒక్క చారిత్రాత్మక టెస్ట్ మ్యాచ్ జరగనుంది. ఈ టెస్ట్ మ్యాచ్ ముగిసిన వెంటనే జూన్ 13 నుంచి జూన్ 20 వరకు ఈ రెండు జట్ల మధ్య 3 మ్యాచ్‌ల వన్డే సిరీస్ జరగబోతోంది. ఈ సిరీస్‌తో భారత్ లాంగ్ ఇంటర్నేషనల్ సీజన్‌కు శ్రీకారం చుట్టనుంది. అఫ్గానిస్తాన్ సిరీస్ పూర్తి కాగానే టీమ్ ఇండియా విదేశీ పర్యటనలకు బయలుదేరుతుంది. జూన్ 26 నుంచి జూన్ 29 వరకు ఐర్లాండ్ పర్యటనలో భాగంగా భారత్ 2 టీ20 మ్యాచ్‌లు ఆడనుంది. ఆ వెంటనే జూలై నెలలో ఇంగ్లాండ్‌తో భారీ సిరీస్ షెడ్యూల్ అయింది. జూలై 1 నుంచి జూలై 11 వరకు ఇంగ్లాండ్ గడ్డపై 5 మ్యాచ్‌ల భారీ టీ20 సిరీస్, ఆ తర్వాత జూలై 14 నుంచి జూలై 19 వరకు 3 మ్యాచ్‌ల వన్డే సిరీస్ జరగనున్నాయి. ఈ ఇంగ్లాండ్ పర్యటన భారత జట్టుకు అత్యంత ప్రతిష్టాత్మకం కానుంది. ఇంగ్లాండ్ టూర్ ముగిసిన వెంటనే జూలై 23 నుంచి జూలై 26 వరకు జింబాబ్వే దేశంలో భారత్ 3 టీ20 మ్యాచ్‌ల సిరీస్ ఆడనుంది. ఇక ఆగస్టు నెలలో టీమిండియా పొరుగు దేశమైన శ్రీలంకలో పర్యటించాల్సి ఉంది. లంకతో భారత్ 2 టెస్ట్ మ్యాచ్‌లు, అలాగే 3 టీ20 మ్యాచ్‌లు ఆడుతుంది. అయితే ఈ శ్రీలంక పర్యటనకు సంబంధించిన ఖచ్చితమైన తేదీలను త్వరలోనే అధికారికంగా ప్రకటించనున్నారు.

/........

# కప్పు కొట్టినా నో సెలబ్రేషన్స్..



ఐపీఎల్ 2026 విజేతగా నిలిచినప్పటికీ, ఆర్సీబీ ఈసారి బెంగళూరులో ఎలాంటి విజయోత్సవ ర్యాలీ నిర్వహించకూడదని నిర్ణయించినట్లు సమాచారం. గత సీజన్ ర్యాలీలో చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాటలో 11 మంది చనిపోయిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే బెంగళూరు పోలీసులు.. అభిమానుల సెలబ్రేషన్స్‌పై ఆంక్షలు విధించారు. దానికి తోడు విదేశీ ఆటగాళ్లు వారి వారి దేశాలకు వెళ్లాల్సి ఉండటం, భారత్–అఫ్ఘానిస్థాన్ టెస్ట్ ప్రారంభం కానుండటం కూడా విజయోత్సవ ర్యాలీ చేయకపోవడానికి కారణమయ్యాయి! డిఫెండింగ్ ఛాంపియన్‌గా ఐపీఎల్ 2026 బరిలోకి దిగిన ఆర్సీబీ.. వరుసగా రెండో ఐపీఎల్ టైటిల్ సాధించింది. ఆదివారం అహ్మదాబాద్‌లోని నరేంద్రమోదీ క్రికెట్ స్టేడియంలో గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన ఫైనల్ పేరులో గెలిచి విజేతగా నిలిచింది. అయితే గత సీజన్ విజయం తర్వాత ఆర్సీబీ బెంగళూరులో నిర్వహించిన విజయోత్సవ ర్యాలీ విషాదంగా మారింది. లక్షలాది మంది అభిమానులు చిన్నస్వామి స్టేడియానికి పోటెత్తడంతో తొక్కిసలాట జరిగింది. దీంతో 11 మంది అభిమానులు ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో ఈసారి ఎలాంటి విజయోత్సవ ర్యాలీ నిర్వహించకూడదని ఆర్సీబీ నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం పరిస్థితుల్లో బెంగళూరులో విజయోత్సవ ర్యాలీ, సెలబ్రేషన్స్ నిర్వహించే ఉద్దేశం ఆర్సీబీకి లేదని సమాచారం. "గత ఏడాది జరిగిన పరిణామాల దృష్ట్యా బెంగళూరులో ప్రస్తుతం కొన్ని మార్గదర్శకాలు అమలులో ఉన్నాయి. మనమంతా వాటికి కట్టుబడి ఉండాల్సి ఉంటుంది. అందుకే ఈసారి ఎలాంటి విజయోత్సవ కార్యక్రమాలు, సంబురాలు నిర్వహించడం లేదు" అని ఆర్సీబీ వర్గాలు చెప్పినట్లు వార్తా కథనాలు పేర్కొంటున్నాయి. మరోవైపు ఆర్సీబీ ఐపీఎల్ 2026 టైటిల్ గెలిచిన నేపథ్యంలో బెంగళూరు పోలీసులు కీలక సూచనలు జారీ చేశారు. అభిమానులు బెంగళూరులో రోడ్ల మీద గుమిగూడకూడదని, సంబరాల్లో భాగంగా బాణసంచా కాల్చకూడదని, జనజీవనానికి ఏ విధమైన ఆటంకమూ కలిగించరాదని సూచించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించకూడదని, బహిరంగ ప్రదేశాల్లో వేడుకలు నిర్వహించుకోవడానికి అనుమతి లేదని స్పష్టం చేశారు. ఎవరైనా సంబరాలు నిర్వహించుకోవాలనుకుంటే.. ఇళ్లలోనే చేసుకోవాలని సూచించారు. మరోవైపు విజయోత్సవాల్లో పాల్గొనేందుకు అంతర్జాతీయ ఆటగాళ్లు ఉండటం కూడా కష్టమే. ఎందుకంటే త్వరలో జోష్ హేజిల్‌వుడ్, టిమ్ డేవిడ్, జాకబ్ డఫీ, రొమారియో షెఫర్డ్ తదితర అంతర్జాతీయ ఆటగాళ్లు తమ తమ జాతీయ జట్టులో చేరాల్సి ఉంది. దానికి తోడు ఈ వారంలోనే భారత్, అఫ్ఘానిస్థాన్ టెస్ట్ మ్యాచ్ కూడా జరగనుంది. దేవ్‌దత్ పడిక్కల్ ఇందుకోసం భారత జట్టులో చేరనున్నాడు. ఈ నేపథ్యంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు.. విజయోత్సవ ర్యాలీ చేపట్టకూడదని నిర్ణయించింది!

............................

# కెనడా క్రికెట్ బోర్డు పై సస్పెన్షన్ వేటు



ఐసీసీ తాజాగా ఒక ఊహించని నిర్ణయం తీసుకుని క్రీడా ప్రపంచాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఇప్పటివరకు పలు ప్రపంచకప్ టోర్నమెంట్లలో పాల్గొన్న కెనడా క్రికెట్ బోర్డు పై ఐసీసీ తక్షణమే అమలులోకి వచ్చేలా సస్పెన్షన్ వేటు వేసింది. ఐసీసీ సభ్యత్వ నిబంధనలను, బాధ్యతలను కెనడా క్రికెట్ బోర్డు తీవ్రంగా ఉల్లంఘించిందనే ఆరోపణల నేపథ్యంలో ఈ కఠిన నిర్ణయం తీసుకున్నారు. మే 31న అహ్మదాబాద్‌లో జరిగిన ఐసీసీ బోర్డు సమావేశంలో ఈ కీలక తీర్పు వెలువడింది. కెనడా క్రికెట్ బోర్డును సస్పెండ్ చేస్తున్నట్లు ఐసీసీ ఒక అధికారిక ప్రకటనలో స్పష్టం చేసింది. అయితే ఈ నిషేధం కేవలం అడ్మినిస్ట్రేషన్ కు మాత్రమే పరిమితం కానుంది. దీనివల్ల కెనడా దేశానికి చెందిన క్రికెట్ ఆటగాళ్లకు ఎలాంటి ఇబ్బంది కలగదు. వారు ఎప్పటిలాగే ఐసీసీ నిర్వహించే అన్ని అంతర్జాతీయ టోర్నమెంట్లలో సాధారణంగానే పాల్గొనవచ్చని ఐసీసీ భరోసా ఇచ్చింది. ఆటగాళ్ల భవిష్యత్తు, వారి ఆర్థిక ప్రయోజనాలు దెబ్బతినకుండా ఉండటం కోసం ఐసీసీ ఒక ప్రత్యేక నియంత్రణ వ్యవస్థ ద్వారా నిధులను నేరుగా అందజేయనుంది. కెనడా క్రికెట్ బోర్డుపై విధించిన ఈ నిషేధాన్ని ఎత్తివేయడానికి ఐసీసీ కొన్ని కఠినమైన షరతులను విధించింది. బోర్డులోని పరిపాలనా లోపాలను, ఆర్థిక అవకతవకలను పూర్తిగా సరిదిద్దడమే ఈ షరతుల ముఖ్య ఉద్దేశం. కెనడా బోర్డు ఈ దిశగా పనులు చేస్తోందా లేదా అని నిరంతరం గమనించడానికి, పర్యవేక్షించడానికి ఐసీసీ ఒక ప్రత్యేక కమిటీని కూడా ఏర్పాటు చేయబోతోంది. ఆ కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగానే భవిష్యత్తులో కెనడా బోర్డు పునరుద్ధరణపై నిర్ణయం తీసుకుంటారు. అహ్మదాబాద్‌లో జరిగిన ఈ ఐసీసీ మీటింగ్‌లో కెనడా నిషేధంతో పాటు మరికొన్ని చారిత్రాత్మక నిర్ణయాలు కూడా తీసుకున్నారు. సాధారణంగా టెస్ట్ మ్యాచ్‌లలో వెలుతురు తక్కువగా ఉన్నప్పుడు ఆటను ముందే ముగించేస్తుంటారు, ఇది ఫ్యాన్స్‌కు తీవ్ర నిరాశ కలిగిస్తుంది. దీనిని నివారించడం కోసం.. మ్యాచ్ సమయంలో వెలుతురు తగ్గినప్పుడు ఇరు జట్ల కెప్టెన్లు అంగీకరిస్తే గనుక, ఎరుపు రంగు బంతికి బదులుగా పింక్ బాల్ ఉపయోగించవచ్చనే సరికొత్త ప్రతిపాదనకు ఐసీసీ ఆమోదం తెలిపింది. దీనివల్ల రాబోయే రోజుల్లో సాధారణ టెస్ట్ మ్యాచ్‌లలో కూడా పింక్ బాల్ మ్యాజిక్ కనిపించనుంది. ఈ కీలక సమావేశంలో పురుషుల టీ20 వరల్డ్ కప్‌కు సంబంధించిన క్వాలిఫైయింగ్ ప్రక్రియపై కూడా చర్చలు జరిగాయి. రాబోయే ప్రపంచకప్ టోర్నీల కోసం ఒక భారీ గ్లోబల్ క్వాలిఫైయర్ టోర్నమెంట్‌ను నిర్వహించే విషయంపై ఐసీసీ సభ్యులు సుదీర్ఘంగా చర్చించారు. దీనివల్ల అసోసియేట్ దేశాలకు ప్రపంచకప్‌కు అర్హత సాధించేందుకు మరింత సమానమైన అవకాశాలు లభిస్తాయి. ప్రపంచవ్యాప్తంగా రోజురోజుకూ లీగ్ క్రికెట్ (ఐపీఎల్, పీఎస్‌ఎల్, బిగ్ బాష్ వంటి ఫ్రాంచైజీ టోర్నీలు) విపరీతంగా పెరిగిపోతుండటంపై ఐసీసీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. అంతర్జాతీయ క్రికెట్ షెడ్యూల్‌కు, ఈ ప్రైవేట్ ఫ్రాంచైజీ లీగ్‌ల షెడ్యూల్‌కు మధ్య సరైన సమతుల్యతను కాపాడటం ఎలా అనే అంశంపై ఐసీసీ దృష్టి సారించింది. లీగ్ క్రికెట్ వల్ల అంతర్జాతీయ మ్యాచులు దెబ్బతినకుండా ఉండేందుకు, దీనిపై పూర్తిస్థాయిలో అధ్యయనం చేయడానికి ఐసీసీ ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.

# రెండు అవార్డులు మరో స్టార్ ప్లేయర్‌కు దక్కాల్సింది




ఐపీఎల్ 2026 సీజన్ ఆర్సీబీ గ్రాండ్ విక్టరీతో ముగిసిన సంగతి తెలిసిందే. ఫైనల్ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్‌ను ఓడించి ఆర్‌సీబీ వరుసగా రెండోసారి ఛాంపియన్‌గా నిలిచింది. ఈ మ్యాచ్‌లో అద్భుతంగా ఆడిన విరాట్ కోహ్లీకి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కగా, సీజన్ అంతా రన్స్ వరద పారించిన వైభవ్ సూర్యవంశీకి ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ అవార్డు లభించింది. అయితే టీమిండియా మాజీ దిగ్గజ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ మాత్రం ఈ అవార్డులపై ఒక షాకింగ్ కామెంట్ చేశాడు. కోహ్లీ లేదా వైభవ్‌లకు కాకుండా.. ఈ రెండు అవార్డులు మరో స్టార్ ప్లేయర్‌కు దక్కాల్సిందంటూ అశ్విన్ తన మనసులోని మాటను బయటపెట్టాడు. ఫైనల్ మ్యాచ్‌లో టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న ఆర్‌సీబీ.. గుజరాత్ టైటాన్స్‌ను కేవలం 155 పరుగులకే కట్టడి చేసింది. ఈ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో విరాట్ కోహ్లీ అల్టిమేట్ ఇన్నింగ్స్ ఆడాడు. కాల్లో తీవ్రమైన నెప్పి ఉన్నప్పటికీ, ఫిజియోలు రెండు సార్లు వచ్చి చెక్ చేసినా కోహ్లీ మైదానం వీడలేదు. ఆ నొప్పితోనే కేవలం 25 బంతుల్లోనే ఐపీఎల్ చరిత్రలో తన ఫాస్టెస్ట్ హాఫ్ సెంచరీ బాదాడు. ఓవరాల్‌గా 42 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్సర్లతో 75 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచి ఆర్‌సీబీని గెలిపించాడు. అందుకే అతనికి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ దక్కింది. ఈ గెలుపుతో ముంబై, చెన్నై తర్వాత వరుసగా రెండుసార్లు ఐపీఎల్ కప్ కొట్టిన మూడో టీమ్‌గా ఆర్‌సీబీ రికార్డు సృష్టించింది. ఇక రాజస్థాన్ రాయల్స్ యువ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ ఈ సీజన్ మొత్తంలో క్లాస్ బ్యాటింగ్‌తో గడగడలాడించాడు. 16 మ్యాచ్‌లలో 48.50 యావరేజ్, ఏకంగా 237.30 భారీ స్ట్రైక్ రేట్‌తో 776 పరుగులు చేసి ఆరెంజ్ క్యాప్‌ను సొంతం చేసుకున్నాడు. ఈ సీజన్‌లో ఇవే అత్యధిక పరుగులు కావడంతో అతడిని ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ అవార్డు వరించింది. అయితే రవిచంద్రన్ అశ్విన్ అభిప్రాయం ప్రకారం.. ఈ రెండు అవార్డులకు ఫాస్ట్ బౌలర్ భువనేశ్వర్ కుమార్ మాత్రమే నూటికి నూరు శాతం అర్హుడు. ఫైనల్ ముగిసిన తర్వాత అశ్విన్ తన యూట్యూబ్ ఛానల్‌లో మాట్లాడుతూ.. "భువనేశ్వర్ కుమార్ ఈ టోర్నమెంట్ అంతటా అత్యంత అద్భుతమైన ప్రదర్శన ఇచ్చాడు. నా లెక్క ప్రకారం.. ఫైనల్ మ్యాచ్‌లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్, అలాగే ఈ సీజన్ మొత్తానికి ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ అవార్డులు భువీకే ఇవ్వాల్సింది" అని సంచలన వ్యాఖ్యలు చేశాడు. ఫైనల్ మ్యాచ్‌లో కూడా భువనేశ్వర్ కుమార్ తన 4 ఓవర్లలో కేవలం 29 రన్స్ ఇచ్చి 2 కీలక వికెట్లు పడగొట్టాడు. భీకర ఫామ్‌లో ఉన్న సాయి సుదర్శన్‌తో పాటు చివర్లో జేసన్ హోల్డర్‌ను అవుట్ చేసి గుజరాత్ భారీ స్కోరు చేయకుండా అడ్డుకున్నాడు. ఈ సీజన్ మొత్తంలో 16 మ్యాచులు ఆడిన భువీ ఏకంగా 28 వికెట్లు తీశాడు. ఎన్నో మ్యాచుల్లో ఆర్‌సీబీ కష్టాల్లో ఉన్నప్పుడు తన బౌలింగ్‌తో గట్టెక్కించాడు. కేవలం ఒక్క వికెట్ తేడాతో అతను పర్పుల్ క్యాప్ మిస్ అయ్యాడు (గుజరాత్ పేసర్ కగిసో రబడా 29 వికెట్లతో టాప్‌లో ఉన్నాడు). ఐపీఎల్ చరిత్రలో ఇప్పటికే రెండు సార్లు పర్పుల్ క్యాప్ గెలిచిన రికార్డు భువీ సొంతం. టోర్నీ అంతా భువీ పడ్డ కష్టానికి తగిన గుర్తింపు రాలేదనేది అశ్విన్ ఫీలింగ్.

# నీ కెప్టెన్సీకి ఓ దండం రా బాబు..

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు వరుసగా రెండోసారి ఐపీఎల్ టైటిల్‌ను సొంతం చేసుకుంది. 18 ఏళ్ల సుదీర్ఘ విరామానికి తెర దించుతూ గత సీజన్‌లో ఆర్సీబీ తొలిసారి టైటిల్ నెగ్గింది. ఇక ఈ సీజన్‌లో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగి టైటిల్‌ను కాపాడుకుంది. అహ్మదాబాద్ వేదికగా జరిగిన ఫైనల్లో గుజరాత్ టైటాన్స్‌పై ఆర్సీబీ 5 వికెట్ల తేడాతో విజయాన్ని అందుకుంది. ఫలితంగా ఐపీఎల్ టైటిల్‌ను వరుసగా రెండోసారి ముద్దాడింది. చెన్నై సూపర్ కింగ్స్ (2010, 2011), ముంబై ఇండియన్స్ (2019, 2020)ల తర్వాత బ్యాక్ టు బ్యాక్ ఐపీఎల్ టైటిల్స్ గెలిచిన మూడో జట్టుగా ఆర్సీబీ నిలిచింది. ఫైనల్లో విరాట్ కోహ్లీ 42 బంతుల్లో 75 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. ఈ మ్యాచ్‌కు ముందు కూడా ఫైనల్లో గుజరాత్ టైటాన్స్ గెలుస్తుందని అంతా భావించారు. ఫైనల్ అహ్మదాబాద్‌లో జరుగుతుండటంతో గుజరాత్ టైటాన్స్ జట్టుకు అడ్వాంటేజ్ ఉంటుందని అంతా భావించారు. ఇక అహ్మదాబాద్ గ్రౌండ్‌లో గుజరాత్ బౌలింగ్‌ను ఆడటం అంత సులభం కాదు. ఇక ఫైనల్లో గుజరాత్ టైటాన్స్ గెలిస్తే కెప్టెన్‌గా శుబ్‌మన్ గిల్‌కు లైన్ క్లియర్ అవుతుందని కూడా అంతా భావించారు. వాస్తవంగా ఫైనల్ పోరు బెంగళూరు వేదికగా జరగాల్సి ఉంది. అయితే ఫైనల్‌ను బీసీసీఐ అహ్మదాబాద్‌కు మార్చింది. గుజరాత్ టైటాన్స్ టైటిల్ గెలిచేలా బీసీసీఐ ఈ నిర్ణయం తీసుకుందని కొందరు ఆరోపణలు కూడా చేశారు. శుబ్‌మన్ గిల్ సారథ్యంలోని గుజరాత్ టైటాన్స్ టైటిల్ నెగ్గితే.. టీమిండియా కెప్టెన్సీ విషయంలో ఉన్న అడ్డంకులు గిల్‌కు తొలగిపోతాయని అంతా అనుకున్నారు. టి20ల్లో కూడా అతడికి కెప్టెన్సీని కట్టబెడతారంటూ కామెంట్స్ కూడా వినిపించాయి. అయితే ఫైనల్లో మాత్రం అలా జరగలేదు. గ్రౌండ్ అడ్వాంటేజ్ ఉన్నా గుజరాత్ తుస్సుమంది. మైటీ ఆర్సీబీ ముందు చేతులెత్తేసింది. ఇక బిగ్ మ్యాచ్‌ల్లో తాను అస్సలు ఆడనంటూ గిల్ మరోసారి నిరూపించుకున్నాడు. 8 బంతుల్లో 10 పరుగులు చేసిన గిల్ త్వరగా అవుటయ్యాడు. హేజల్ వుడ్ వేసిన షార్ట్ పిచ్ బాల్‌ను అర్థం చేసుకోని గిల్ గుడ్డిగా షాట్ ఆడి వికెట్‌ను పారేసుకున్నాడు. ఫామ్‌లో ఉన్న సాయి సుదర్శన్ (12) విఫలం అయ్యాడు. బట్లర్ (19) టెస్టు బ్యాటింగ్ ఆడాడు. అయితే వాషింగ్టన్ సుందర్ పోరాటంతో గుజరాత్ టైటాన్స్ 156 పరుగుల లక్ష్యాన్ని ఆర్సీబీ ముందు ఉంచగలిగింది. బౌలర్లను చక్కగా ఉపయోగించుకుని టైటిల్ సాధిస్తాడని గిల్ అభిమానులు ఊహించగా.. ఒత్తిడిలో తనకు కెప్టెన్సీ ఎలా చేయాలో అస్సలు గుర్తుండదంటూ గిల్ నిరూపించుకున్నాడు. కోహ్లీ దూకుడుకు ఎలా కళ్లెం వేయాలో అర్థం కాక తలపట్టుకున్నాడు. ఒకానొక సమయంలో కోహ్లీ అవుటంటూ అంపైర్ గుజరాత్ టైటాన్స్‌కు ఫేవర్ చేసే ప్రయత్నం చేశాడు. అయితే కోహ్లీ గ్రౌండ్ నుంచి వెళ్లకపోవడంతో థర్డ్ అంపైర్ క్యాచ్‌ను సమీక్షించాడు. చివరకు అది నాటౌట్ అని తేలింది. ఫలితంగా కోహ్లీ చివరి వరకు ఉండి గిల్ ఆశలను అడియాశలు చేశాడు. గిల్ టి20లకు అస్సలు పనికిరాడు. టెస్టులు, వన్డేలకు పరిమితం అయితే బెటర్ అంటూ కామెంట్స్ వినిపిస్తున్నాయి.



Edited, Published and Owned by Baddala LaKshmi Narayana, and Printed at BADDAL Publications, #B.No.28/07, R.G.K. Apartments, Bellary Road, Kurnool - 518 003. A.P.
Editor Baddala Lakshmi Narayana, Redg. No. APTEL/2011/40367. chattamnews@gmail.com. baddalpublications@gmail.com. Cell: 916000 3999 / 4999 / 5999